RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 63 | గురువారం, ఏప్రిల్ 4, 2024 | పేజీలు : 4

### పవన్ కల్యాణ్ కు అస్వస్థత

పిఠాపురం: జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గంనుంచి ప్రచారం ప్రారంభించి దూకుడు మీద ఉన్న పవర్ స్టార్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. దీంతో ప్రచారానికి మూడు రోజులు విరామం ఇచ్చారు. హైదరాబాద్ వెళ్లి, విశ్రాంతి తీసుకుని, తిరిగి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారని పార్టీ వర్గాలు చెప్పాయి.

## నన్ను అవమానించడమే...

# వారి లక్ష్యం

**: కేజ్రీవాల్**

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించి మనీలాండరింగ్ కేసులో తనను అరెస్ట్ చేయడంపై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ మండిపడ్డారు. తనను అవమానించడమే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏకైక లక్షమన్నారు. లోక్‌సభ ఎన్నికల కంటే ముందు తనను నిరోధించడమే వారి ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈడీ అరెస్టును సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసిన ఆయన, మధ్యంతర ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ధర్మాసనం బుధవారం విచారించింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, విక్రం చౌదరీలు వాదనలు వినిపించారు. ఢిల్లీ ముఖ్యమంత్రిని అరెస్టు చేసిన సమయం పలు సందేహాలకు తావిస్తోందన్నారు. ముఖ్యంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత అరెస్టు చేయడం శోచనీయమన్నారు. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా సాక్షాధారాలు ఏవీ లేవన్నారు. అరెస్ట్ చేసే ముందు ఆయన నివాసం వద్ద ఎలాంటి స్టేట్‌మెంట్ తీసుకోలేదన్నారు. అరెస్ట్‌కు ముందు ఈడీ అటువంటి



ప్రయత్నమే చేయలేదన్నారు. కేజ్రీవాల్ పారిపోయే అవకాశం ఉందా? ఆయన ఒకటిన్నర ఏళ్లలో ఎవరినైనా సాక్షిని ప్రభావితం చేయడానికి ప్రయత్నించారా? ప్రశ్నించడానికి నిరాకరించారా? అని సింఘ్వీ వాదించారు. ఈడీ తరఫున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్ వీ రాజు హాజరయ్యారు.

## ఆతిశీకి బీజేపీ...

# పరువునష్టం నోటీస్

న్యూఢిల్లీ: ఢిల్లీ మంత్రి ఆతిశీపై బీజేపీ పరువునష్టం నోటీస్ జారీ చేసింది. ప్రజలకు ఆమె బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. బీజేపీలో చేరాలని, లేదంటే అరెస్ట్ తప్పదని ఓ బీజేపీ నేత తనను అడిగారని మంత్రి ఆతిశీ అరోపించిన విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం కేసులో తనతోపాటు మరో ముగ్గురు ఆప్ నేతలను త్వరలోనే అరెస్ట్ చేస్తారని ఆతిశీ ఆరోపించారు.




ఈడీ అరెస్ట్ నుంచి తప్పించుకోవాలంటే బీజేపీలో చేరాలని బీజేపీ నేత ఒకరు ఆశ్రయించినట్లు ఆమె పేర్కొన్నారు. దీనిపై ఢిల్లీ బీజేపీ స్పందించింది. ఆతిశీని ఎవరు ఎప్పుడు ఎలా ఆశ్రయించారు? ఈ సంఘటన ఎప్పుడు జరిగిందో తగిన సాక్షాధారాలను ఆతిశీ ఇవ్వలేకపోయారని ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. ఢిల్లీలో ఆప్ సంక్షోభంలో కూరుకుపోయిందని, అందుకని నిరాశా నిస్పృహలతో ఎలాంటి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. అయినా తాము విడిచిపెట్టేది లేదని చెప్పారు. తన ఆరోపణలను రుజువు చేసుకునేందుకు ఫోన్‌ను దర్యాప్తు సంస్థకు అప్పగించాలని సచ్‌దేవ్ పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై మంత్రి పొంగులేటి

# కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదైనా మాట్లాడే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించి మాట్లాడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తుక్కుగూడలో కాంగ్రెస్ తలపెట్టిన భారీ బహిరంగ సభ ఏర్పాట్లను బుధవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ తమ ప్రభుత్వంపై అవాకులు, చెవాకులు పెలితే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నేతలను ఓడించడం ఖాయమన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశం సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలిస్తున్నారని అన్నారు. తన ఫోన్‌తో పాటు తన సిబ్బంది, చివరకు డ్రైవర్ల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారని మండిపడ్డారు.

ఫోన్ ట్యాపింగ్‌ల వల్ల బీఆర్‌ఎస్ నేతలే రాజకీయ లబ్ధి పొందారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తుక్కుగూడ రాజీవ్ గాంధీ సభా ప్రాంగణం నుంచి 'తెలంగాణ జనజాతర' సభా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ ఈ సభలో పాల్గొంటారని చెప్పారు. ఈ సభలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేస్తారని అన్నారు.



జూన్ 6వ తేదీన రాహుల్ ప్రధానమంత్రిగా ప్రమాణం చేయబోతున్నారనడానికి ఈ సభ సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో ఇవ్వని ఎన్నో హామీలను తెలంగాణలో అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇళ్లు ఇచ్చే కార్యక్రమం భద్రాచలంలో ప్రారంభించామన్నారు. తెలంగాణ పరిస్థితిపై శ్వేత పత్రం ద్వారా రాష్ట్ర వివరాలు వెల్లడించామన్నారు.

## జవాన్ యాదయ్య భార్యకు...

# ప్రభుత్వ ఉద్యోగం, భూమి

హైదరాబాద్: సిఎం అనుముల రేవంత్ రెడ్డి గొప్పమనసు చాటుకున్నారు. ఎప్పుడో పదేళ్ల కింద తన స్వగ్రామం కొండారెడ్డిపల్లెకు చెందిన జవాన్ దేశ రక్షణకోసం తన ప్రాణాలు విడిచిన విషయాన్ని రేవంత్ గుర్తుపెట్టుకున్నారు. ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన సదరు జవాన్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ ఆదుకున్నారు. ఈ సందర్భంగా ఆ కుటుంబం రేవంత్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు . నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని కొండారెడ్డిపల్లె ప్రస్తుత సిఎం రేవంత్ స్వగ్రామం. పుట్టి పెరిగిన రేవంత్‌కు ఈ ప్రాంతంతో, మనుషులతో విడదీయరాని సంబంధం వుంది. దీంతో అక్కడి ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆయన ఆదుకోవడంలో ముందుంటారు. ఇలా వీరమరణం పొందిన ఓ ఆర్మీ జవాన్ కుటుంబానికి అండగా నిలిచారు. వంగూరు మండలం కొండారెడ్డిపల్లె గ్రామానికి చెందిన మల్లెపాకుల యాదయ్య ఇండియన్ ఆర్మీలో పనిచేసేవాడు. దేశ రక్షణ విధుల్లో వుండగా అతడు వీరమరణం పొందాడు. 2013లో జమ్మూ కాశ్మీర్ లోని శ్రీనగర్ వద్ద ఆర్మీ జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాలపై ఉగ్రదాడి జరిగింది. ఇందులో తెలంగాణకు చెందిన యాదయ్య ప్రాణాలు కోల్పోయాడు. ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన జవాన్ యాదయ్య కుటుంబానికి ఆనాటి ప్రభుత్వం సాయం చేసింది. భర్త మరణంతో ఇద్దరు ఆడబిడ్డల పోషణభారం సుమతమ్మపై పడింది. ఆమెకు ప్రభుత్వం రూ. 5 లక్షల రూపాయలు, కల్వకుర్తిలో 165 గజాల



ఇంటి స్థలాన్ని అందించింది. కొంత పెన్షన్ డబ్బులు కూడా వస్తుండటంతో కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తోంది సుమతమ్మ. జవాన్ యాదయ్య కుటుంబానికి మరింత సాయం చేయాలని ఆనాడే రేవంత్ ప్రభుత్వానికి లేఖ రాసారు. కానీ ప్రభుత్వం రేవంత్ అభ్యర్థనను పట్టించుకోలేదు. దీంతో ఇక సుమతమ్మ కుటుంబం కూడా చాలీచాలని ఆర్థికసాయం, పెన్షన్ డబ్బులతోనే సరిపెట్టుకుంది%ౌ% ఇక తమ బ్రతుకులు ఇంతేనని సరిపెట్టుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి రేవంత్ ముఖ్యమంత్రి అయ్యారు.

## ఇండియా' బ్లాక్‌కు...

# ముఫ్తీ షాక్..

### కశ్మీర్‌లో మూడు లోక్‌సభ స్థానాల్లో పీడీపీ పోటీ



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌కు చెందిన పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌కు షాక్ ఇచ్చారు. కశ్మీర్‌లోని మూడు లోక్‌సభ స్థానాల్లో స్వతంత్రంగా పోటీ చేస్తామని బుధవారం ప్రకటించారు. సీట్ల పంపిణీకి సహకరించలేదని నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) నేత ఒమర్ అబ్దుల్లాను ఆమె నిందించారు. దీంతో ఎన్నికల్లో పోటీ చేయడం తప్ప పీడీపీకి మరో మార్గం లేదని అన్నారు. కాగా, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ నిర్ణయంపై ఎన్సీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా స్పందించారు. సొంత అభ్యర్థులను పోటీకి దించుతున్న ఆమె బహుశా ఎలాంటి పొత్తు కోరుకోవడం లేదని విమర్శించారు. మొత్తం 5 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టాలనుకుంటే అది ఆమె ఇష్టమని అన్నారు. ముఫ్తీ ఫార్ములా ఆధారంగానే తాము కశ్మీర్‌లోని మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లు తెలిపారు. 'ఇండియా' కూటమి సీట్ల పంపిణీలో భాగంగా జమ్ములోని రెండు స్థానాలను కాంగ్రెస్‌కు వదిలిపెట్టినట్లు చెప్పారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎలాంటి పొత్తు అక్కర్లేదని మెహబూబా ముఫ్తీ భావిస్తున్నట్లుగా తెలుస్తున్నదని ఒమర్ అబ్దుల్లా విమర్శించారు. 'మేం తలుపులు తెరిచి ఉంచాం. ఇప్పుడు ఆమె మూసి వేస్తే అది మా తప్పు కాదు' అని మీడియాతో అన్నారు.

## మంత్రి కొండా సురేఖకు కెటిఆర్...

# లీగల్ నోటీసులు



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై అవాస్తవాలు ఆరోపిస్తున్నారని పేర్కొంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దేవాదాయశాఖా మంత్రి మంత్రి కొండా సురేఖతో పాటు కాంగ్రెస్ ఎంఎల్ఎ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కేకే మహేందర్ రెడ్డికి లీగల్ నోటీసులు పంపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంబంధం లేని విషయాల్లో తన పేరును ప్రస్తావిస్తూ, అవాస్తవాలతో కూడిన ఆరోపణలు చేసినందుకు కెటిఆర్ లీగల్ నోటీసులు పంపించారు. వారం రోజుల లోపు క్షమాపణ చెప్పాలని, లేదంటే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఏ మాత్రం సంబంధం లేకపోయినా, పదే పదే తన పేరును కుట్రపూరితంగా ప్రస్తావిస్తున్నారని కెటిఆర్ మండిపడ్డారు. తన ప్రతిష్టకు భంగం కలిగించేలా మాట్లాడుతున్న వీరిపై న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ముగ్గురు నేతలు ఎలాంటి ఆధారాలు లేకుండా తన పేరును ప్రస్తావిస్తూ, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని కెటిఆర్ దుయ్యబట్టారు. మరికొన్ని మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లకు కూడా కెటిఆర్ మరోమారు నోటీసులు పంపించారు. సంబంధం లేని అంశంలో తన పేరును, తమ పార్టీ పేరును ప్రస్తావిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి అయినా సరే వదిలిపెట్టేది లేదని తేల్చిచెప్పారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తమకు ఉన్న రక్షణలను ఉపయోగించుకొని తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# వయనాడ్‌లో రాహుల్ గాంధీ నామినేషన్



వయనాడ్: లోక్ సభ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు.

కేరళలోని వయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రాహుల్ పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. బుధవారం వయోనాడ్ లో రోడ్ షో నిర్వహించారు రాహుల్ గాంధీ. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఆయన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఆయన వెంట ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షి, కన్హయ్య కుమార్ తదితరులు ఉన్నారు. కాగా, వయనాడ్ నుంచి రాహుల్ గాంధీ పోటీ చేయడం.. ఇది రెండోసారి.


## సంపాదకీయం

# వికసిత భారత్ విశ్వరూపం!

ఆర్థికాభివృద్ధిలో దేశం ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నది. ప్రపంచంలో ఐదో అతి పెద్ద ఆర్థికశక్తిగా రూపుదిద్దుకుంది. బ్రిటన్‌ను మించిపోయింది. ఐదేళ్లలో జర్మనీని, జపాన్‌ను కూడా దాటేసి తృతీయ ఆర్థికశక్తిగా ఆవిర్భవిస్తోందని జోస్యాలు వెలువడ్డాయి. ఇండియా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు ఈ ఏడాది 6.5 శాతానికి చేరుకుంటుందని ప్రపంచ ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇది 8 శాతాన్ని తాకుతుందని కేంద్ర ఆర్థికశాఖ సగర్వంగా చాటుకుంటోంది. త్వరలోనే సంపన్నదేశం కావడం ఖాయమని, అయితే వచ్చే పాతికేళ్లపాటు ఏటా 8 శాతం వృద్ధిని సాధిస్తే తప్ప ఆ స్థాయిని చేరుకోలేమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇలా, వృద్ధిరేటు గురించి ఇంత గొప్పలు పోతున్నప్పటికీ మానవాభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నాము. వ్యవసాయరంగం మీద ఆధారపడి బతుకులీడుస్తున్న అసంఖ్యాకమైన మిగులు కార్మికశక్తిని ఇతర లాభసాటి ఉత్పాదకరంగాల్లోకి బదలాయిస్తేనే దేశం నిజంగా అభివృద్ధి చెందినట్లని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే కార్మికుల్లో నైపుణ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్నీ నొక్కి చెబుతున్నారు. ఇంజనీరింగ్ వంటి పట్టభద్రుల్లో సైతం ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కొరవడిన చేదు వాస్తవం మన ముందు ఉంది. మన దేశంలో తయారీరంగం ఇంకా పుంజుకోవలసి ఉంది. చైనా ఆ రంగంలో దూసుకెళ్లడం వల్లే విశేష స్థాయిలో ఉద్యోగాలు కల్పించగలిగింది. చైనాతో విసిగిపోయిన బహుళజాతి సంస్థలు తమ పెట్టుబడులను మన దేశానికు తరలిస్తాయన్న అంచనాలు ఫలించలేదు. పాలకవర్గాలే రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను మతపరంగా విభజించి నిరంతరం ఘర్షణ వాతావరణాన్ని పోషిస్తుంటే పెట్టుబడులు ఏ విధంగా తరలి వస్తాయి? అందుకే మన తయారీరంగం ఇంకా దేశీయమార్కెట్ దయాదాక్షిణ్యాల పైనే ఆధారపడి బతుకుతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌ను ఆకట్టుకుని ఎగుమతులను పెంచుకోలేకపోతున్నది. ఉత్పత్తిని బట్టి ప్రోత్సాహం పథకమూ ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. మన జీడీపీలో సర్వీసుల రంగం వాటా 50 శాతం పైనే ఉండగా తయారీరంగం అట్టడుగున 16-17 శాతం దాటడం లేదు. దాన్ని 25 శాతానికి పెంచాలనే లక్ష్యంతో 2014లో ప్రధాని నరేంద్ర మోడీ మేక్ ఇన్ ఇండియాను ఆవిష్కరించినా అది విఫలమయింది. తయారీ రంగంలో పరిశ్రమలు అధికసంఖ్యలో ఏర్పాటయితే తప్ప వ్యవసాయరంగం నుంచి అదనపు కార్మికశక్తిని బదలాయించడం సాధ్యపడదు. సర్వీసుల రంగంలో విశేష ప్రగతికి తోడ్పడుతున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) వంటి రంగాలకు అవసరమైన ఉన్నత విద్యావంతులు సాగురంగంలోని కార్మిక శక్తి నుంచి లభించరు. దేశ జనాభాలో అత్యధికంగా ఉన్న పేదల బతుకులను బాగుపరచనంతవరకు ప్రపంచంలో ఐదో ఆర్థికశక్తిగా ఎదిగామని, మూడో స్థాయికి దూసుకుపోతున్నామని చెప్పుకుని మురిసిపోయే హక్కు, అర్హత మనకు ఉండవు. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా ఆహారోత్పత్తి చేసే దేశాల్లో మన దేశం రెండోస్థానంలో ఉన్నా ప్రపంచ ఆకలిసూచీలోని 125 దేశాల్లో మన ర్యాంకు మాత్రం 111. ప్రపంచంలో పోషకాహారం లభించని జనంలోని పావువంతు మందికి మన దేశం నిలయంగా ఉంది. 19 కోట్ల మంది ఆకలితో అలమటిస్తున్నారు. 2022లో వెలువరించిన ప్రపంచ ఆకలిసూచీ ప్రకారం 121 దేశాల్లో ఇండియా ర్యాంకు 107 కాగా, మనకంటే ఎంతో మెరుగైన స్థితిలో పాకిస్తాన్ (99వ స్థానం), నైజీరియా (103వ స్థానం) ఉండడం గమనించవలసిన విషయం. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం దేశంలో ఐదు ఐదేళ్ల లోపు పిల్లల్లో మూడింట ఒక వంతు మంది వయసుకు తగ్గ పొడవులో లేరు. ప్రతి ఐదుగురిలో ఒకరు ఎత్తుకు తగ్గ బరువు లేరు. గత పదేళ్లలో దేశంలో పాతికకోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారనే ఒక ప్రచారం ఈ మధ్య హఠాత్తుగా ఊపు అందుకుంది. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో 2022-23 నాటికి 24.8 కోట్ల మంది పేదలు బహుముఖీన పేదరికం నుంచి విముక్తి పొందారని నీతి అయోగ్ తన కొత్త నివేదికలో వెల్లడించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ప్రధాని నరేంద్ర మోడీ వంటి వారు దీనిని పదే పదే చెప్పుకుంటున్నారు. అయితే చాలామంది ఆర్థికవేత్తలు దీనిని సహేతుకమైన ప్రశ్నలతో, ప్రతివాదనలతో ఖండించారు. 2014 నుంచి 2022 వరకు 8 సంవత్సరాల పాటు వినియోగఖర్చుకు సంబంధించిన సర్వేలు జరుపకుండా బహుముఖీన దారిద్ర్య సూచిని రూపొందించడం ఒక రాజకీయ కుట్ర అని బాత్ యూనివర్సిటీ విజిటింగ్ ప్రొఫెసర్ సంతోష్ మెహ్రోత్ర ఎండగట్టారు. నీతి అయోగ్ చెబుతున్నట్టు ప్రజల బతుకుల్లో ఏమైనా మెరుగుదల వచ్చిందీ అంటే, మోడీ పాలన కంటే ముందున్న ప్రభుత్వాలు ఆరోగ్యం, విద్య, సంక్షేమ రంగాల్లో వేసిన పునాది, చేసిన కృషి వల్ల సాధ్యమైనదిమాత్రమేనని మెహ్రోత్ర వాఖ్యానించారు.

# మొదటి దశ ఈవిఎం, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### - మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్





**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ లతో కలసి జిల్లా ఎన్నికల అధికారి ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. జిల్లాలోని మేడ్చల్ మల్కాజ్గిరి, కుకుట్ పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ ఐదు నియోజకవర్గాలలో గల 2425 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్ లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు 738 కంట్రోల్ యూనిట్లు, 738 బ్యాలెట్ యూనిట్లు, 827 వివి ప్యాట్ లు కేటాయించగా, మల్కాజ్గిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు 522 కంట్రోల్ యూనిట్ లు, 522బ్యాలెట్ యూనిట్లు, 585 వివి ప్యాట్ లను, కుకుట్ పల్లి, నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 కంట్రోల్ యూనిట్లు, 521 బ్యాలెట్ యూనిట్లు, 583 వివి ప్యాట్ లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు 740 కంట్రోల్ యూనిట్లు, 740 బ్యాలెట్ యూనిట్లు, 828 వివి ప్యాట్ లు, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలకు 508కంట్రోల్ యూనిట్లు, 508 బ్యాలెట్ యూనిట్లు, 569 వివి ప్యాట్ లు, మొత్తం 3029 సియు లు, 3029 బియు లు, 3393 వివి ప్యాట్ లు కేటాయించడం జరిగింది. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంబజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొదటి ర్యాండమైజేషన్ కు సంబంధించిన హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ప్రాజెక్ట్ ప్రదర్శన





**శామీర్ పేట, (గరుడ వార్త) :** విద్యార్థులను సాంకేతికంగా అందిపుచ్చుకునేందుకుగాను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ప్రాజెక్ట్ ప్రదర్శన నిర్వహించారు. శామీర్ పేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ (జగద్గిరిగుట్ట) కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రాత్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థుల కంప్యూటింగ్ ప్రాజెక్ట్స్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా రాస్బెరి పై ఫౌండేషన్(ఆర్ పి ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్స్ ప్రదర్శన కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు చేపట్టారు. దీనికి ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ నిరూప ముఖ్య అతిథిగా విచ్చేసి తిలకించారు. ఈ ప్రదర్శనను తిలకించిన పలువురు విద్యార్థులను ప్రశంసిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ప్రోగ్రాం దివ్య జోసెఫ్, సీనియర్ లెర్నింగ్ మేనేజర్ మమత, అతిథి పుష్ప యాదవ్, ఆర్పిఎఫ్ స్టాఫ్ రోహన్, శ్వేత, స్వప్న, కాత్రిన్, ఆదర్శ్, జాన్, వాసు, సూరజ్, శామీర్ పేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మల్లారెడ్డి, కిష్టాపూర్ లోని తెలంగాణా గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శైలజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మరి ముఖ్యమంత్రిగా నువ్వు ఎందుకు..?

# రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

వికారాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పరిపాలన తన చేతుల్లో లేదని రేవంత్ రెడ్డి మాట్లాడడం చాలా చిల్లరగా ఉందని కేటీఆర్ మండిపడ్డారు. వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నిన్న రేవంత్ రెడ్డి తుక్కుగూడలో మీడియాతో మాట్లాడుతూ.. రూ. 2 లక్షల రుణమాఫీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నాడు. ఇంకా సిగ్గు చేటు ఏంటంటే.. పరిపాలన నా చేతుల్లో లేదు.. ఎలక్షన్ కమిషన్ చేతుల్లో ఉందని రేవంత్ అన్నడు. మరి ముఖ్యమంత్రిగా నువ్వు ఎందుకు..? పరిపాలన అల్టిమేట్‌గా ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉంటది. తాత్కాలికంగా రెండు నెలల పాటు ఎన్నికలు సజావుగా సాగేందుకు ఎలక్షన్ కమిషన్ సమన్వయం చేస్తుంది. ఇది కూడా రేవంత్ రెడ్డికి తెలియదు. పరిపాలన అనుభవం లేదు కదా..? ఎలా నడుపుతావు అంటే రేవంత్ ఏమన్నారంటే.. ముఖ్యమంత్రి పదవి గుంపు మేస్త్రీ పదవి అని మాట్లాడిండు. ప్రధాన మంత్రేమో తాపీ మేస్త్రీ.. ఇద్దరు కలిసి తెలంగాణకు సమాధి కట్టే పనిలో ఉన్నారు. మన తెలంగాణ పార్టీకి సమాధి కట్టాలని కలిసి పని చేస్తున్నాయని కేటీఆర్ తెలిపారు.

**చేవెళ్లలో కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేదు..**

ఆనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపోళ్లు కాంగ్రెస్‌కు సహకరించారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీకి సహకరించే ప్రయత్నం చేస్తున్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేదని తెలుసుకుని నిన్న మొన్నటి దాకా ఇంచార్జిగా ఉన్న రేవంత్.. ఇప్పుడు తప్పుకున్నాడు. సీఎంగా ఉండి సీటు ఓడిపోతే పరువు పోతదని గ్రహించి జారుకున్నాడు. చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్ తప్పకుండా గెలుస్తున్నాడు అని కేటీఆర్ పేర్కొన్నారు.



**రంజిత్ రెడ్డి సెంటిమెంట్లకు పడిపోకండి..**

పార్టీ ఎందుకు మారవు అని సోషల్ మీడియాలో రంజిత్ రెడ్డిని పిల్లలు ప్రశ్నిస్తున్నారు. రాజకీయాల్లో ఓడినంత మాత్రానా పార్టీ నుంచి వెళ్లిపోతామా..? మన పార్టీ అధికారంలోకి వస్తే ఇవాళ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేవాడా..? అవకాశం, స్వార్థ్యం కోసం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. అవకాశావాదిని ఓడగొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. రంజిత్ రెడ్డి ఇంటికి వస్తే చాయ్ తాగించి ఓదార్చండి.. కానీ బరాబర్ ఓడగొడుతామని చెప్పండి.. మన పార్టీని ఖతం చేయాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తుంటే.. రేవంత్ రెడ్డి దగ్గర కండువా కప్పించుకున్నాడు. రాజకీయ జీవితం ఇచ్చిన కేసీఆర్‌పై ఆయనకు ప్రేమ లేనప్పుడు.. మనం ఎందుకు ప్రేమ చూపించాలి. రంజిత్ రెడ్డి సెంటిమెంట్లకు పడిపోకండి.. దొంగల పార్టీలో కలిసిపోయావు.. అని చెప్పండి అని కేటీఆర్ సూచించారు.

## ఆ విషయం జగన్ కు చెప్పడంతోనే వివేకా హత్య: బీటెక్ రవి



అమరావతి: మాజీ ఎంపి వివేకానందరెడ్డి హత్యపై మంగళవారం ఏపిసిసి ప్రెసిడెంట్ షర్మిల చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం ఉందని టిడిపి నేత బీటెక్ రవి అభిప్రాయపడ్డారు. వివేకా హత్యపై సాక్షి పత్రిక పలు రకాల ఆరోపణలు చేసిందని మండిపడ్డారు. వివేకాను చంపితే ఎవరికి లాభం, మోటివ్ ఏంటని ప్రభుత్వ సలహాదారు సజ్జల ప్రశ్నించారని, అయితే వివేకా హత్య కుట్ర గురించి షర్మిల కుండబద్దలు కొట్టారని బిటెక్ రవి అన్నారు. కడపనుంచి ఎంపీగా పోటీ చేయాలంటూ తనపై చిన్నాన్న ఒత్తిడి తీసుకొస్తే తాను ఒప్పుకున్నట్టు షర్మిల చెప్పారని, ఇదే విషయాన్ని వివేకా సిఎం జగన్‌కు చెప్పారని బిటెక్ రవి తెలియజేశారు. ఆ తరువాత జరిగిన అంతఃపుర రహస్యం అందరికీ తెలిసిందేనని అన్నారు. పోటీకి షర్మిల ఒప్పుకున్నాకే వివేకా హత్యకు కుట్ర జరిగిందని బీటెక్ రవి అన్నారు. అవినాష్ రెడ్డికి సిగ్గుంటే పోటీనుంచి తప్పుకోవాలని సవాల్ విసిరారు. వివేకాను హత్య చేసిన వ్యక్తిని షర్మిలపై పోటీ పెట్టారన్నారు. వైఎస్ఆర్‌సిపి రక్తపు మరకల పునాదులపై పుట్టిన పార్టీ అని మండిపడ్డారు. వివేకా హంతకులు జగన్ చుట్టే తిరుగుతున్నారని బీటెక్ రవి ధ్వజమెత్తారు.

## తేయాకు కోసిన మమతా బెనర్జీ.. కార్మికులకు టీ సర్వ్



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బిజీ అయ్యారు. ఇందులో భాగంగా బుధవారం జల్పాయిగురిలోని టీ ఎస్టేట్‌లను ఆమె సందర్శించారు. రోడ్డు పక్కన ఉన్న టీ స్టాల్లో టీ తయారు చేశారు. అక్కడి కార్మికులకు టీ అందించారు. అలాగే టీ ఎస్టేట్ కార్మికులతో కలిసి తేయాకు కోశారు. మహిళా కార్మికులతో ఆమె మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా, స్థానిక స్కూల్ పిల్లలతో కూడా మమతా బెనర్జీ ముచ్చటించారు. వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని హామీ ఇచ్చారు. అలాగే స్థానిక గిరిజన మహిళలను మమతా బెనర్జీ కలిశారు. వారితో కలిసి డ్యాన్స్ కూడా చేశారు. సీఎం మమతా బెనర్జీ ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఈ వీడియో క్లిప్స్‌ను ఎక్స్‌లో టీఎంసీ పోస్ట్ చేసింది.

## వాళ్లు టామ్ అండ్ జెర్రీలు: లక్ష్మణ్



హైదరాబాద్: కాంగ్రెస్, బిఆర్ఎస్ వైఖరి టామ్ అండ్ జెర్రీ ఫైట్‌లా ఉందని రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ విమర్శలు గుప్పించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం నుంచి ఎంపి లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు వచ్చినప్పుడు తిట్టుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని, ధరణి మీద విచారణకు కమిటీ వేశారని, అతీగతీ లేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల నుంచి ఫోన్ ట్యాపింగ్ చేసిందని, ఫోన్ ట్యాపింగ్‌లో అసలు దోషులను ఈ ప్రభుత్వం తప్పిస్తోందని దుయ్యబట్టారు. చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామని, గవర్నర్‌ను కలిసి ఫోన్ ట్యాపింగ్‌పై ఫిర్యాదు చేస్తామని లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఎంఎల్‌సి కవితకు బెయిల్ రాలేదంటే ఆధారాలు గట్టిగా ఉన్నాయని తెలుస్తోందన్నారు.

## తెరపైకి మాదిగ అస్త్రం...

హైదరాబాద్: రాష్ట్రంలోని మూడు ఎస్సీ రిజర్వు పార్లమెంటు స్థానాల అభ్యర్థుల ఎంపికలో మూడు ప్రధాన పార్టీలు వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. కాంగ్రెస్ మూడింటినీ మాలలకే (రెండు మాల, ఒకటి బైండ్ల) కేటాయించగా బీజేపీ మాత్రం రెండింటిని మాదిగలకు, ఒకటి నేతగాని కమ్యూనిటికీ కేటాయించింది. బీఆర్ఎస్ ఒకటి మాల, మరొకటి మాదిగకు ఇచ్చి, వరంగల్ స్థానంలో అభ్యర్థిని పెండింగ్‌లో పెట్టింది. మాదిగలకు ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదంటూ కాంగ్రెస్ లీడర్లు, కేడర్‌లో ఉన్న అసంతృప్తిని బీజేపీ రాజకీయంగా వాడుకోవాలనుకుంటున్నది. మాదిగలకు బీజేపీ సంపూర్ణంగా సహకారం అందిస్తుందని ప్రధాని మోడీ స్వయంగా ఇప్పటికే హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌ను కార్నర్ చేయడానికి బీజేపీ మాదిగ అస్త్రాన్ని విస్తృతంగా ప్రయోగించాలని అనుకుంటున్నది.అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన ప్రధాని మోడీ ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌పై స్పష్టమైన హామీ ఇచ్చారు. ఆ తర్వాత కేంద్ర కేబినెట్‌లో చర్చించి ఐదుగురు అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయించారు. ఇదే డిమాండ్‌తో దీర్ఘకాలం కొట్లాడిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) సంతృప్తి వ్యక్తం చేసింది. మాదిగ ఓటు బ్యాంకు కన్సాలిడేట్ అయ్యి బీజేపీకి రాజకీయంగా లాభిస్తుందని ఆ పార్టీ పూర్తి నమ్మకంతో ఉన్నది. దీనికి కాంగ్రెస్ కేడర్‌లోని అసమ్మతి కూడా తోడైనట్లయింది. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో మాదిగ ఓటు బ్యాంకు ఏ పార్టీకి అనుకూలంగా మారుతుంది, ఓట్లలో చీలిక ఏ పార్టీకి లాభిస్తుందనే చర్చలు మొదలయ్యాయి. కాంగ్రెస్ ఒక్క మాదిగకూ ఎంపీ టికెట్ ఇవ్వని అంశాన్ని బలంగా వాడుకుని లబ్ధి పొందడంపై బీజేపీ లోతుగా ఆలోచిస్తున్నది.మాదిగలకు కాంగ్రెస్ ఒక్క టికెట్ కూడా ఇవ్వకపోవడాన్ని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఇటీవల విమర్శించారు. తాజాగా, మంగళవారం సైతం కాంగ్రెస్ పార్టీపైన నిప్పులు చెరిగారు. ఒకవైపు ఎస్సీ వర్గీకరణతో అడ్వాంటేజ్‌గా మారిందన్న భావనతోపాటు రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మరింత విస్తృతంగా ప్రచారం చేసుకోడానికి ఆలోచిస్తున్నది. ఈ సమయంలోనే కాంగ్రెస్‌పై కృష్ణ మాదిగ చేసిన కామెంట్లతో ఆ కమ్యూనిటీ ఓటర్లలో చర్చ మొదలైందని, ఇది ఆ పార్టీకి ప్రతికూలంగా పరిణమించి బీజేపీకి లాభం చేస్తుందని కమలనాథుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. మాల, మాదిగ కమ్యూనిటీలను బీఆర్ఎస్ బ్యాలెన్స్ చేస్తూ చెరొక టికెట్ ఇచ్చింది. వరంగల్ సీటును ఏ కమ్యూనిటీకి ఇచ్చినా వ్యతిరేకత లేకుండా చూసుకున్నది.మాదిగ కమ్యూనిటీకి దగ్గర కావడానికి బీజేపీ దూరదృష్టితోనే ఆలోచించింది. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాని ఇచ్చిన హామీకి తగినట్లుగానే కమిటీని ఏర్పాటు చేశారు. తాజాగా నాగర్‌కర్నూల్, సంగారెడ్డిలో జరిగిన బహిరంగసభల్లోనూ దీన్ని ప్రస్తావించారు. ఇక కృష్ణ మాదిగ చేస్తున్న కామెంట్లు మరింత అడ్వాంటేజ్ అవుతుందన్న నమ్మకంతో ఉన్నది. కృష్ణ మాదిగను బీజేపీ ఈ అవసరాల కోసం వినియోగించుకుంటున్నదనే విమర్శలు ఎలా ఉన్నా, ఎస్సీ వర్గీకరణతో తెలంగాణలో ఎక్కువ ఓటు బ్యాంకు ఉన్న ఆ కమ్యూనిటీకి దగ్గరయ్యామనే భావన ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతున్నది. వరంగల్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లో మూడు పార్టీల అభ్యర్థుల మధ్య తీవ్రమైన పోటీ ఉన్న సమయంలో 'మాదిగ' అంశం ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఆసక్తికరం.

## రేవంత్ సర్కార్ వేట

హైదరాబాద్: కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ వేట కొనసాగిస్తోంది. పదేళ్లలో చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికి తీసే ప్రయత్నం చేస్తోంది. ఆరోపణలు ఉన్న ప్రతీ కేసుపై విచారణ జరిపిస్తోంది. ఈ క్రమంలోనే కాళేశ్వరంపై రిటైర్డ్ జడ్జితో విచారణకు నియమించారు. తర్వాత ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దానిపైనా విచారణ కొనసాగుతోంది. మరోవైపు కేసీఆర్ సర్కార్ చేసుకున్న ఒప్పందాలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. విద్యుత్ ఒప్పందాలు, కొత్త విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో అవినీతి తదితర వాటిపైనా ఆరా తీస్తున్నారు. ఇక కేసీఆర్ కుటుంబ సభ్యులు కేటీఆర్, కవిత, హరీశ్‌రావు, కేసీఆర్ సడ్డకుని కొడుకు, రాజ్యసభ ఎంపీ సంతోష్‌రావు, కేసీఆర్ అన్న కొడుకు కల్వకుంట్ల కన్నారావు అలియాస్ తేజేశ్వర్‌రావు అక్రమాలపైనా బాధితులతో కేసులు పెట్టించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కూడా కేసీఆర్ ఫ్యామిలీని ఇరికించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం జరుగుతోంది.కేసీఆర్ ఫ్యామిలీ టార్గెట్‌గా సీఎం రేవంత్‌రెడ్డి మొదలు పెట్టిన ఆటలో తొలి వికెట్ పడింది. భూ కబ్జా కేసులో మాజీ సీఎం కేసీఆర్ అన్న కొడుకు కల్వకుంట్ల కన్నారావును పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఆదిభట్లలో కన్నారావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మన్నెగూడలో రెండు ఎకరాలను కేసీఆర్ అన్న కొడుకు కన్నారావు కబ్జా చేసేందుకు యత్నించారని పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. ఈమేరకు విచారణ జరిపి కన్నారావుతోపాటు 38 మందిపై కేసులు నమోదు చేశారు. ఇందులో ఇప్పటికే 10 మందిని అరెస్టు చేయగా, మరో 28 మంది పరారీలో ఉన్నారు. అరెస్ట్ అయిన వారిలో కన్నారావు ప్రధాన అనుచరుడు డానియల్ కూడా ఉన్నాడు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కన్నారావు సింగపూర్ పారిపోయి ఉంటాడన్న అనుమానాల వ్యక్తమయ్యాయి. దీంతో పోలీసులు లుక్‌ఔట్ నోటీసులు జారీ చేశారు.తనను కూడా పోలీసులు అరెస్టు చేస్తారని భావించిన కన్నారావు హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేశాడు. అయితే తీవ్రమైన ఆరోపణలు ఉన్న నేపథ్యంలో బెయిల్ ఇవ్వలేమని న్యాయస్థానం పిటిషన్‌ను తోసిపుచ్చింది. అంతకుముందు కేసు కొట్టివేయాలని కూడా కన్నారావు క్వాష్ పిటిషన్ సైతం వేశాడు. కానీ అవి కూడా ఫలించలేదు. ఇదిలా ఉండగా, 147, 148, 447, 427, 307, 436, 506తీ/రి, 149 ఎఖఆ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.పార్లమెంటు ఎన్నికల వేళ.. ఇప్పటికే కవితను ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ అరెస్టు చేసింది.


ఆమె తిహార్ జైలులో ఉన్నారు. తర్వాత భూకబ్జా కేసులో సంతోష్‌రావుపై కేసు నమోదు చేశారు. రెండు రోజుల క్రితం కేటీఆర్‌పై సైతం క్రిమినల్ కేసు నమోదు చేశారు. తాజాగా కన్నారావును అరెస్టు చేశారు. దీంతో ఇక మిలిగింది కేసీఆర్, హరీశ్‌రావు అన్న చర్చ గులాబీ భవన్‌లో జరుగుతోంది.

# మనుగడకే గురిపెడుతున్న మానసిక యుద్ధం




ఊదరగొట్టుట అనే ప్రాపగాండాకు అనుబంధ ఫలితాలు అనే సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉంటాయి. జనంలో భయభక్తులను పెంచుకోవడానికి నాయకుడు ఇంద్రుడు చంద్రుడు వీరుడు శూరుడు అని ప్రచారం చేస్తారు. అట్లా చేయగా చేయగా, నిజమే కాబోలు అని ప్రతినాయకుడు అనుకుంటాడు, అంతేకాదు, నిజంగా తాను అరివీర భయంకరుణ్ణేమో అని ప్రచార నాయకుడు కూడా నమ్మడం మొదలుపెడతాడు. ఇతరుల మీద కమ్మే మాయపొర ఎంతో కొంత తమని కూడా మత్తులో ముంచుతుంది. నరేంద్రమోదీ, ఆయన పార్టీ వారు సామాన్యులు కాదు. ఉత్సాహం, వ్యూహం, ముందుజాగ్రత్త అన్నీ తగుపాళ్లలో ఉన్న మేధాబృందం వారికి ఉన్నది. తమ లక్ష్యసాధన గురించి జాగరూకత ఎంత ఉన్నప్పటికీ, రేపు కూడా తమదే అధికారం, పరమాధికారం అన్న బేఖాతరుదర్పం కూడా వారిలో తరచు పొడుచుకు వస్తోంది. పొగరుగా కనిపించే ఆ ధీమా కూడా వారి చేతిలో ఒక రాజకీయ పాచికే! మొన్న ఆదివారం నాడు కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. సాధారణ ఎన్నికలకు ముందు అదే చివరి సమావేశం. మంత్రులు ఎన్నికల ప్రచారాల్లో ఎట్లా ఉండాలి, ఏమేమి జనాలకు చెప్పాలి వంటి సుద్దులు ప్రధానమంత్రి తన సహచరులకు చెప్పారు. అది సరే. మరోసారి అధికారంలోకి వచ్చాక మొదటి వందరోజుల కాలంలో ఏమి చేయాలో మోదీ చర్చించారట. తన ప్రభుత్వమే వస్తుందని, తాను ప్రధాని అవుతానని అనుకోవడం ఓకే. సంభావ్యత అధికంగా ఉన్న విషయం అది. కానీ, ఈ మంత్రివర్గమే ఉండకపోవచ్చు కదా? అయినా, ప్రస్తుతం ఇంత హడావిడి నడుస్తుండగా, నూతన ప్రభుత్వమూ నూరురోజులూ అన్న మేధోమథన కార్యక్రమం ఎందుకు? వికసిత భారతాన్ని సాధించాలనే లక్ష్యం ప్రధానమంత్రిని ఆత్రుత పెడుతోంది అనుకుందాం, అందుకు సమయం సందర్భం చూసుకోనక్కరలేదా? నిజంగా, ఆ అంశం గురించి చర్చించడంలో పెద్ద విశేషం ఏమీ లేదు. అట్లా చర్చించినట్టు బయటకు చెప్పుకోవడంలోనే అసలు కిటుకు ఉన్నది. విశ్వసనీయవర్గాల ద్వారా బయటకు పొక్కిన ఆ రహస్యం ద్వారా ప్రతిపక్షాలు ఏమి అనుకోవాలంటే, మోదీ గారు గెలవడమే కాదు, మరో హయాం పాలన కూడా ఆరంభించారు, భవిష్యత్తు వర్తమానంలోకి చొచ్చుకు వచ్చేసింది, అని. ఇక ప్రజలు ఏమి అనుకోవాలంటే, చూశారా, మోదీ ఎప్పుడూ దేశ వికాసం కోసమే ఆలోచిస్తారు, ఆయన ప్రత్యర్థులే రాజకీయాలు చేస్తున్నారు, అని. ప్రతిపక్షాల మీద మానసికయుద్ధంలో మోదీ బ్రహ్మాస్త్ర ప్రయోగం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తోనే మొదలయింది. సాధారణంగా, ఇటువంటి బడ్జెట్‌లు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రూపొందుతాయి. చాలాసార్లు, ప్రభుత్వాలకు తామే మళ్లీ గెలుస్తామన్న నమ్మకం నూటికి నూరుపాళ్లు ఉండదు. అందుకని, ఎన్నికల ప్రయోజనాల కోసం బడ్జెట్‌లో యథేచ్ఛగా వరాలు, వాగ్దానాలు గుప్పిస్తారు. తాము తిరిగి అధికారంలోకి వస్తే అవన్నీ అమలుచేస్తామన్న వాగ్దానం ఆ బడ్జెట్ ఇస్తుంది. కానీ, మోదీ ప్రభుత్వం 2024 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఏ మాత్రం 'జనాకర్షణ' లేని విధంగా రూపొందించింది. తామే తిరిగి అధికారంలోకి వస్తామని అనుకుంటున్నారు కాబట్టి, అమలు చేయగలమా లేదా అన్న విచికిత్స వారి మీద పనిచేసింది. ప్రజల ఆధ్యాత్మికతను సంతృప్తిపరచడం ద్వారా ఎన్నికలను గెలవబోతున్నప్పుడు, భౌతిక అవసరాల గురించిన పెద్ద పట్టింపు అవసరం లేదన్న నిశ్చింతా వారికి ఉంది. తరువాతి పదవీకాలం కూడా తమదే అని అధికారపక్షం తమ ప్రత్యర్థులకు తేల్చిచెప్పింది. మీకేమీ తాయిలాలు ఇవ్వకపోయినా సరే, మీరు మమ్మల్ని గెలిపించడం కంటె మరేమీ చేయలేరు అని కూడా ప్రజలకు చెప్పింది. తెలంగాణలో కూడా అదే మానసిక యుద్ధతంత్రం నడుస్తున్నది. లోక్‌సభ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ అంతరించిపోతుందని బీజేపీ అంటుంది. ఆరునెలల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పడిపోతుందని బీఆర్ఎస్ అంటుంది. బీజేపీ బీఆర్ఎస్ కలిసే ఉన్నాయని అసెంబ్లీ ఎన్నికల నాటి పాతపాటే కాంగ్రెస్ పాడుతుంది. ఎన్నికల ప్రచారానికి ఏవో వివాదాంశాలు అవసరం అవుతాయి. కానీ, తెలంగాణలో ఉన్న ప్రస్తుత వాతావరణం, ప్రభుత్వాల, పార్టీల మనుగడలనే చర్చలోకి తెచ్చింది. జాతీయ రాజకీయ సమరంలో తలపడుతున్న రెండు జాతీయపార్టీలు, మొన్నటిదాకా పదేళ్లు అధికారంలో, మరో పదమూడేళ్లు ఉద్యమంలో ఉన్న ప్రాంతీయపార్టీ, తమ తమ శక్తియుక్తులన్నిటిని ఉపయోగించి, ఎన్నికల గండాన్ని దాటడానికి ప్రయత్నిస్తున్నాయి. నిజానికి, ఈ ఎన్నికలు బీజేపీకి గండం కావు. ఈ ఎన్నికల ఫలితాల వల్ల కొత్తగా ఏ నష్టమూ పొందనిది బీజేపీ ఒక్కటే. ప్రస్తుతం ఉన్న స్థానాలను నిలుపుకున్నా చాలు. కాంగ్రెస్ అనుకూలత నేపథ్యంలో కూడా తన బలాన్ని కాపాడుకున్నట్టు అవుతుంది. అదనంగా స్థానాలు గెలుచుకుంటే, పురోగమిస్తున్నట్టు లెక్క. సగానికి పైగా గెలిస్తే, ఆపైన తిరుగుండదు. ఉన్న సీట్లకు తగ్గితే కూడా, అర్థం చేసుకోదగ్గ పరిణామమే తప్ప, పెద్ద పతనం కాదు. కాబట్టి, బీజేపీ ఒక సౌకర్యవంతమైన స్థితినుంచి పోరాటంలోకి దిగుతోంది. దాని ప్రయత్నం అంతా మెరుగుదల కోసమే. ఆ మెరుగుదల వస్తే, రాష్ట్ర రాజకీయాలను కూడా మలుపుతిప్పగలిగిన పరిణామాలకు అవకాశం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పరిస్థితి అట్లా లేదు. వాటికి జీవన్మరణ సమస్య. అసెంబ్లీ విజయానికి తగినట్టు, అంతకు మించి విజయాలు రాకపోతే, రేవంత్ రెడ్డికి అధిష్ఠానం దగ్గర రేటింగ్ తగ్గవచ్చు, లేదా, ఇంటిపోరు అధికం కావచ్చు. తమకు మంచి గెలుపు రావడం ఒక్కటే సరిపోదు, బీఆర్ఎస్‌కు అనూహ్యమైన విజయాలు ఏమీ రావు కానీ, బీజేపీకి అదనపు బలం సమకూరకూడదు. కాంగ్రెస్ పది గెలిచి, తక్కినవి బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం దక్కించుకుంటే ఓకె. అట్లా కాకపోతే, అదనపు గెలుపులతో బీజేపీలోకి వలసలు పెరిగిపోతాయి. కొందరు నిబద్ధులు ఉన్న మాట నిజమే కానీ, బీఆర్ఎస్ శా??సన?సభ్యులు అనేకులు తమకు ఉన్నచోట భవిష్యత్తు లేదన్న చింతలో పడిపోయారు. వారికి సహజంగానే బీజేపీ ఒక ఆకర్షణీయ గమ్యంగా కనిపిస్తుంది. ఇక అప్పుడు, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎందుకు అనుమతించాలన్న తాత్విక ప్రశ్న బీజేపీ ఢిల్లీ పెద్దలలో తలెత్తవచ్చు. బీఆర్ఎస్‌ది ప్రస్తుతానికి దయనీయ పరిస్థితే. లోక్‌సభ ఎన్నికలలో ప్రచారాంశమే లేని పార్టీ ఇది. కాంగ్రెస్‌కు ఓటు వేయడానికి అయినా, బీజేపీకి వేయడానికి అయినా ఓటరుకు తగిన కారణాలున్నాయి. మరి బీఆర్ఎస్ ఎంపీలు ఢిల్లీకి పోయి ఏమి సాధిస్తారు? అట్లాగని, ఎన్నికలను వదులుకోలేరు. మొన్నటి ఎన్నికలలో బలం చూపిన చోట్ల అయినా, ఎంపీలను గెలిపించుకోవాలి. లేకపోతే, ఎమ్మెల్యేల బలగాన్ని నిలుపుకోవడం కష్టం. కానీ, గత పదేళ్ల దాని పరిపాలనా కాలాన్నే కాంగ్రెస్ వివాదాస్పదం చేస్తున్నది. ఇంకా నాలుగున్నరేండ్ల కాలం ఎడారిలాగా కనబడుతుంటే, పార్టీ మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. కాంగ్రెస్ నుంచి, బీజేపీ నుంచి కూడా బీఆర్ఎస్ వేట ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. బీజేపీ మీద కాకుండా, రేవంత్ రెడ్డి తన అస్త్రాలన్నిటినీ బీఆర్ఎస్ మీద ఎందుకు గురిపెడుతున్నట్టు? బీఆర్ఎస్ లక్ష్యం కూడా రేవంత్ మాత్రమే ఎందుకు అవుతున్నారు? బీఆర్ఎస్ నుంచి సిద్ధంగా ఉన్న వలసలను కాంగ్రెస్ ఎందుకు ఆపుతున్నది? అదనపు బలాన్ని సమకూర్చుకుని, ఆత్మవిశ్వాసంతో లోక్‌సభ ఎన్నికలకు వెళ్లకుండా, దిగువశ్రేణి నేతల వలసలతోనే ఎందుకు తృప్తి చెందుతున్నట్టు? ఎన్నికల తరువాత బలం పెంచుకుందామనుకుంటున్నారేమో కానీ, అప్పటికి బీఆర్ఎస్ శిబిరంలో ఎవరైనా మిగులుతారా? ప్రధానమంత్రి పర్యటనలో రేవంత్ వ్యవహరించిన తీరు కాంగ్రెస్‌కు లాభమా? నష్టమా? తెలంగాణ అస్తిత్వ స్పృహ రేవంత్‌లో కనిపించడం లేదన్న విమర్శ బీఆర్ఎస్ తిరిగి ఉద్యమ ఉద్వేగాలను ఆశ్రయించనున్నట్టు సూచిస్తోందా? మోదీ చెప్పిన సర్జికల్ స్ట్రయిక్ అంతరార్థమేమిటి? ఇంతకీ, లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణలో ప్రధాన పోటీ ఏ రెండు పార్టీల మధ్య? ఇవన్నీ తెలంగాణ రాజకీయరంగాన్ని కుదిపివేస్తున్న ప్రశ్నలు.

## తగ్గిన ఎల్లంపల్లి నీటిమట్టం...!



**మంచిర్యాల :** హాజీపూర్ మండలం గుడిపేట గ్రామంలోని గోదావరిపై నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటిమట్టం గణనీయంగా తగ్గింది. ఎండలు ముదరడం, మరోవైపు వివిధ పనుల నిమిత్తం నీటి కేటాయింపులతో ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు చేరింది. ప్రాజెక్టు నుంచి సాగు, తాగునీటి అవసరాలకు పెద్ద మొత్తంలో నీటిని వినియోగిస్తున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తాగు, సాగు నీరు, తదితర పనుల నిమిత్తం నీటి కేటాయింపులు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం ప్రాజెక్టు నుంచి 579 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. సాగు కోసం గూడెం లిఫ్ట్ పంప్‌హౌజ్‌కు 145 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, హైద్రాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం హైద్రాబాద్ మెట్రో వర్క్ స్కీం (హెచ్ఎండబ్ల్యుఎస్)కు 313 క్యూసెక్కులు, రామగుండంలోని ఎన్టీపీసీ పంప్ హౌజ్‌కు 121 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో నీటి మట్టం తగ్గుముఖం పట్టడంతో వేమునూరు పంప్ హౌజ్, నంది మేడారంలోని నంది పంప్‌హౌజ్‌లకు ప్రస్తుతం నీటి విడుదల నిలిపివేశారు. వేసవి కాలం కావడంతో ఎండలు ముదరడం, నీటి ఆవిరి శాతం ఎక్కువగా ఉండటంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటిమట్టం గణనీయంగా తగ్గిపోయింది. ప్రాజెక్టులో ప్రస్తుతం 8.13 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంది. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా శనివారం 8.131 టీఎంసీలకు పడిపోయింది. గతేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 12.46 టీఎంసీల నీరు అందుబాటులో ఉండగా, ఈ ఏడాది ఇప్పటి వరకు నాలుగు టీఎంసీల మేర నీటి మట్టం తగ్గింది. తాగునీటి అవసరాలకు ఇబ్బంది లేదని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు.

## సౌకర్యాల్లేక... అంగన్‌వాడీ'లా'!

### – పలుచోట్ల అద్దెభవనాల్లో నిర్వహణ
### – సకాలంలో బిల్లులు రాక అవస్థలు




**మహబూబాబాద్ :** సరైన సౌకర్యాలు లేక.. సమస్యల ఒడిలో చిక్కుకుని అంగన్‌వాడీ కేంద్రాలు డీలా పడుతున్నాయి. జిల్లాలోని పలు కేంద్రాలు అద్దెభవనాల్లో కొనసాగుతుండగా, కొన్నిచోట్ల సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. చిన్నారుల ఆలనాపాలన చూస్తూ.. వారి విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ముఖ్యభూమిక పోషిస్తున్న అంగన్‌వాడీలు అష్టకష్టాలు పడుతున్నారు. తమ సొంతశాఖ విధులతో పాటు ఇతర పనులతో ఒత్తిడికి గురవుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొన్నింటికి మాత్రమే సొంత బిల్డింగ్‌లు ఉండడం, మరికొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతుండడం అందులో మౌలిక వసతుల లేమితో ఇబ్బందులు తప్పడం లేదు. దీనికి తోడు అద్దెలు, స్టేషనరీ, కూరగాయలు, గ్యాస్ బిల్లులు సకాలంలో రాక పోవడంతో అంగన్‌వాడీ టీచర్లపై ఆర్థిక భారం పడుతోంది. ఇవన్నీ ఒక్క ఎత్తైతే మరో కష్టం వచ్చి పడింది. ఏటా మార్చి నెలలో ఇంటింటా సర్వే పేరిట కుటుంబసభ్యుల వివరాలను నమోదు చేస్తారు. ఈ ఏడాది సభ్యులు వివరాలను సేకరించి, ఓషియన్ ప్యాకర్, ఎన్‌హెచ్‌టీఎస యాప్‌ల్లో సెల్ ద్వారా నమోదు చేయాలంటే సతమతమవుతున్నారు. రిటైర్‌మెంట్ వయసులో ఉన్నవారు సెల్‌పై, యాప్‌లపై సమగ్ర అవగాహన లేక నమోదు చేయడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఏజెన్సీ మండలాల్లోని పలు గ్రామాల్లో నెట్‌వర్క్ లేక కుటుంబసభ్యుల వివరాల నమోదులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంగన్‌వాడీ టీచర్లు, వారికి సహాయకులుగా ఉండే ఆయా (హెల్పర్లు)లు సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబరులో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మెకు దిగారు. ఆ సమయంలో సమస్యల పరిష్కారానికి నాటి సర్కారు హామీ ఇవ్వడంతో కొద్ది రోజుల తర్వాత సమ్మెను విరమించి విధుల్లో చేరారు.

# కొనసాగుతున్న బంగారం పరుగులు....

**ముంబై :** అత్యంత విలువైన లోహాలలో ఒకటైన బంగారం ధరల మారథాన్ కొనసాగుతూనే ఉంది. ఎల్లో మెటల్ అద్భుతమైన ర్యాలీతో కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించింది, సరికొత్త రికార్డును సృష్టించింది. ఈ రోజు, 01 ఏప్రిల్ 2024న, అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు కొత్త జీవితకాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఈ ప్రభావంతో మన దేశంలోనూ పసిడి నగలు ప్రజల కళ్లు బైర్లు కమ్మేలా ప్రకాశిస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి రోజైన సోమవారం, అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఔన్స్‌కు రికార్డు స్థాయిలో 2,281.60 డాలర్లకు చేరుకున్నాయి. జు ట్రేడ్ ప్రారంభంలో ఔన్సుకు దాదాపు 2,233 డాలర్ల వద్ద ప్రారంభమైన ఎల్లో మెటల్, అతి తక్కువ సమయంలోనే కొత్త రికార్డు స్థాయికి ఎగబాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లో విపరీతమైన బూమ్ ప్రభావం దేశీయ మార్కెట్‌లోనూ కనిపిస్తోంది. ఓఅచీలో బంగారం ధర ఈ రోజు బిజినెస్ ప్రారంభమైన వెంటనే పెరిగింది. ఓపెనింగ్ సెషన్‌లోనే అది కొత్త రికార్డు స్థాయిని తాకింది. ఇంట్రాడేలో, ఓఅచీలో ఏప్రిల్ గోల్డ్ కాంట్రాక్ట్ 10 గ్రాములకు రూ. 69,487 స్థాయికి చేరుకున్నాయి. మన దేశ చరిత్రలో, 10 గ్రాములకు ఇదే అత్యధిక స్థాయి. అదే సమయంలో, జూన్ కాంట్రాక్ట్ ధర 10 గ్రాములకు రూ. 68,719 కు పెరిగింది. ప్రస్తుతం, హైదరాబాద్ , విజయవాడ మార్కెట్లలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 63,600 వద్దకు చేరింది. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 69,380 దగ్గర ఉంది. 18 క్యారెట్ల బంగారం ధర రూ. 52,040 పలుకుతోంది. కిలో వెండి ధర హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో ? 81,600 కతు చేరింది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ? 63,600 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర ? 69,380 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర ? 52,040 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర ? 81,600 గా ఉంది.



## కరీంనగర్ లో నీటి కష్టాలు...



**కరీంనగర్ :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రోజురోజుకి సాగునీటి కష్టాలు పెరుగుతున్నాయి. ఇప్పుడు వరిపంట చేతికి వచ్చే సమయంలో నీరులేక పంటలు ఎండిపోతున్నాయి. మరో పది రోజులు అయితే పంటంతా చేతికి వచ్చేది. కానీ..ఒకేసారి భూగర్భ జలాలు అడుగంటి పోయాయిఓ వైపు తీవ్రమైన ఎండలు.. మరోవైపు అడుగంటుతున్న భూగర్భ జలాలు, డెడ్ స్టోరేజికి చేరుకున్న ప్రధాన ప్రాజెక్టులు,చేతికి వచ్చిన పంటలన్ని కళ్ళముందు ఎండిపోతుండడం తో రైతులు తట్టుకోవడం లేదు. చివరకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించి పంటని కాపాడుకునే చివరి ప్రయత్నం చేస్తున్నారు అన్నదాతలు..తెలంగాణ కు వరప్రదాయినైన ఎల్లంపల్లి జలాశయం భానుడి భగభగలకు ఆవిరవుతోంది. ఎత్తిపోతలు లేక కాళేశ్వరం జలాలు తిరిగొచ్చే దారిలేక.. దిగువ ప్రాంతాలకు తాగునీళ్లు ఇవ్వలేనంటూ చేతులెత్తేస్తోంది. మరో వైపు ప్రాజెక్ట్ లో నీటి నిల్వలు భారీగా పడిపోతుండటంతో సాగునీటి గండాన్ని మోసుకొస్తోంది. కడెం ఇప్పటికే డెడ్ స్టోరేజీకి చేరువైంది. ఇంకో వైపు ఎండి ఎడారిగా మారుతున్న ఎల్లంపల్లి..రాబోయే తాగునీటి కటకటకు ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. 6 జిల్లాలకు తాగు నీటి ఇబ్బందులు తప్పవంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రోజురోజుకి సాగునీటి కష్టాలు పెరుగుతున్నాయి. ఇప్పుడు వరిపంట చేతికి వచ్చే సమయంలో నీరులేక పంటలు ఎండిపోతున్నాయి. మరో పది రోజులు అయితే పంటంతా చేతికి వచ్చేది. కానీ..ఒకేసారి భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. దీనితో బావులు, బోరులు ఎండిపోతున్నాయి. అదే విధంగా అయకట్టు కూడ సరిగా కెనాల్‌లో నీరు రావడం లేదు. ఈ క్రమంలో పదిహేను రోజుల నుంచి రైతులు నానా తంటాలు పడుతున్నారు. ముఖ్యంగా మొగ్దుంపూర్, దుర్శేడ్ గ్రామాలైతే నీరు ఉన్న చోటు నుండి ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకువచ్చి కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. అదే విధంగా వరద కాలువ సమీపంలో సాగుచేస్తున్న పంటలకు సరిగా సాగునీరు రావడంలేదని రైతులు రోడ్లెక్కుతున్నారు రైతులు. కేవలం రెండు తడులు అయితే పంటలు చేతికి వస్తాయని రైతులు నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు. నగరంలోని భూగర్భ జలాలు అడుగంటిపోయి. ట్యాంకర్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఒకటి రెండు షిఫ్టులలో సరఫరా సరిపోవట్లేదు. ఈ నేపథ్యంలో జలమండలి సమస్య నివారణ చర్యలకు ఉపక్రమించింది. ఇప్పటికే కొత్తగా 20 ఫిల్లింగ్ స్టేషన్లు , మూడో షిఫ్ట్ ఏర్పాటు చేసింది. అదనపు ట్యాంకర్లు, డ్రైవర్లను సమకూర్చుకుంటున్నట్లు ఎండీ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## 3 రోజుల్లో నాలుగు ఆస్పత్రులు సీజ్ ఆడపిల్లలను చిదిమేస్తున్న డాక్టర్లు



**ఖమ్మం :** ప్రాణాలు నిలబెట్టాల్సిన వైద్యులే నిలువునా ప్రాణాలు తీస్తున్న ఉదంతాలు ఖమ్మం కేంద్రంగా నివ్వెరపోయేలా చేస్తున్నాయి. మానవత్వం మంటగలిసేలా కొందరు వైద్యులు డబ్బుల కోసం చేస్తున్న వికృత క్రీడ తోటి వైద్యులను సిగ్గుపడేలా చేస్తున్నాయి. కేవలం మూడు రోజుల్లోనే నాలుగు హాస్పిటళ్లు సీజ్ అయ్యాయంటే కొందరు ప్రయివేటు వైద్యులు చేస్తున్న దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఖమ్మంలో విలువలతో కూడిన వైద్యం చేస్తున్న డాక్టర్లను మానసికంగా కుంగదీస్తోందన్న చర్చ జరుగుతోంది. మరీ బాధాకరమైన విషయం ఏమంటే సంతాన సాఫల్య కేంద్రం అంటూ బోర్డులు పెట్టి కడుపులో పెరిగే పసి కందుల్ని చిదిమేస్తున్న వైనం వైద్య లోకాన్ని యావత్ సమాజం ముందు సిగ్గుపడేలా చేస్తోంది. మరి ఇంతలా పెచ్చుమీరి పోయిన ఈ తంతును జిల్లా వైద్య అరోగ్యశాఖ అధికారులు ఇంతవరకూ ఎందుకు గుర్తించలేక పోతున్నారనే విషయంపై సర్వత్రా విమర్శలు, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అబార్షన్లకు పాల్పడే హాస్పిటళ్ల రద్దుకు కూడా సిఫారసు చేసేందుకు వెనుకాడబోమని ఐఎంఏ పెద్దలు ప్రకటించారు. చట్ట ప్రకారం ఆయా హాస్పిటళ్లపై చర్యలు ఉంటాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి ఘటనలు సహించబోమన్నారు. ఖమ్మంలో అబార్షన్లు నిర్వహించే హాస్పిటళ్ల సంఖ్య రోజురోజుకూ వెలుగులోకి వస్తున్నాయి. అబార్షన్ల వ్యాపారమే ధ్యేయంగా పలువురు ఖమ్మం కేంద్రంగా ఈ అమానవీయ దందాకు తెరలేపినట్టు విస్తుగొలిపే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. పేరుకు సంతాన సాఫల్య కేంద్రం అంటూ ఊదరగొట్టే హోర్డింగులు పెట్టి మరీ చట్ట విరుద్ధమైన చర్యలకు నిస్సిగ్గుగా తెగబడుతున్నారు. అది ఎంతలా అంటే ఒక్కో హాస్పిటల్‌లో రోజుకు కనీసం ఐదుగురికి అబార్షన్లు చేస్తున్నట్టు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు గుర్తించడం విస్తుగొలుపుతోంది. రెండు రోజుల కిందట మూడు హాస్పిటళ్లను సీజ్ చేసిన డీఎంహెచ్ఓ డా.మాలతి, డిప్యూటీ డీఎంహెచ్ డా.సైదులు విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు ఖమ్మం నడిబొడ్డున చర్చి కాంపౌండ్ సమీపంలోని సుగుణ హాస్పిటల్‌పై దాడి చేసి ఇద్దరు నెలలు నిండని గర్భిణులకు అబార్షన్లు చేసే క్రమంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అప్పటికే ఆ ఇద్దరు మహిళలకు ఇంజక్షన్లు ఇచ్చి అబార్షన్‌కు సిద్ధం చేసి ఉంచిన సమయంలో పోలీసు శాఖ, వైద్యారోగ్య శాఖ దాడులు చేసి పట్టుకున్నారు. అనంతరం సీజ్ చేశారు. సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్న ఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కేవలం మూడు రోజుల్లో నాలుగు హాస్పిటళ్లు సీజ్ కావడాన్ని బట్టి జిల్లా కేంద్రంలో ఎలాంటి వైద్యం నిర్వహిస్తున్నారో గుర్తించవచ్చు. కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా ఎలాంటి భయం లేకుండా, చట్ట విరుద్ధంగా అమానవీయ చర్యలకు పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. డీఎంహెచ్ఓ డా.మాలతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. బోనకల్ క్రాస్ రోడ్డు చర్చి కాంపౌండ్ కు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న సుగుణ హాస్పిటల్ లో ఇద్దరు నెలలు నిండని మహిళలకు ఆబార్షన్ చేస్తుండగా జిల్లా అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ యువరాజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మాలతి, ట్రైనీ ఐపీఎస్ అధికారిణి మౌనిక సంయుక్త ఆధ్వర్యంలో సమాచారం మేరకు రెడ్ హ్యాండెడ్ గా హాస్పిటల్ నిర్వాహకులను పట్టుకున్నారు. హాస్పిటల్ నిర్వాహకులు ఇద్దరు మహిళలకు ఆబార్షన్ చేసేందుకు ఇంజక్షన్ చేసి రెడీగా ఉంచినట్లు డా. మాలతి తెలిపారు. ఈ ఇద్దరు మహిళలు ఇతర ప్రాంతానికి చెందినవారేనని చెప్పారు.

వీరికి 18 వారాలు, రెండునెలలు నిండనివారే. హాస్పిటల్ నిర్వాహకుల వద్ద నెలలు నిండని 50 మంది మహిళల కేసు షీట్లు లభించాయని తెలిపారు. ఆబార్షన్ చేయించుకోవడానికి వచ్చిన వారి వివరాలను ఐపి, ఓపి లో నమోదు చేయలేదన్నారు. ప్రతి కేసు షీట్ కు కోడ్ వేసి ఉన్నాయని అన్నారు. నిర్వహకులు కోడ్ ఏంటని అడిగితే సమాధానం చెప్పడం లేదన్నారు. ఆబార్షన్ కు వచ్చిన మహిళలు వాంతులు, కడుపు నొప్పితో అడ్మిట్ అయినట్లు చూపెడు తున్నారని ఆమె తెలిపారు.

## బీఆర్ఎస్ మరింత బలహీనమవుతుందా?

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌లో మార్పును ఆ పార్టీ నేతలు కోరుకుంటున్నారు. గత పదేళ్లు వేరు. రానున్న ఐదేళ్లు వేరు. ఈ ఐదేళ్లు కష్టపడితేనే మరొకసారి అధికారంలోకి వచ్చే అవకాశముంది. తెలంగాణ ఎన్నికల ఫలితాల చరిత్రను తిరగరాసే వీలుంది. 1995 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒకసారి అధికారంలోకి వచ్చిన పార్టీ రెండోసారి కూడా గెలిచింది. అంటే ప్రజలు పదేళ్ల పాటు ఒక ప్రభుత్వానికి సమయం ఇస్తున్నట్లే కనపడుతుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో పదేళ్లు వెయిట్ చేసే పరిస్థితి లేదంటున్నారు గులాబీ పార్టీ నేతలు. అందుకే వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా తెలంగాణలో ఎగరాలన్న ఆలోచనను కేసీఆర్ చేయాలంటున్నారు. వరసగా రెండు సార్లు గెలిచి... 1995, 1999లో తెలుగుదేశం పార్టీ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ పార్టీ పదేళ్ల పాటు అధికారంలో ఉంది. అలాగే రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా అదే కంటిన్యూ అయింది. 2014 నుంచి 2023 వరకూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో కొనసాగింది. ఇలా ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా పదేళ్ల పాటు తాము పవర్ లో ఉంటామని భావిస్తుంది. దానిని తిప్పికొట్టాలంటే అది కేసీఆర్ చేతిలోనే ఉందంటున్నారు. అందుకు రెండు విషయాల్లో కేసీఆర్ సత్వరం చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలతో పాటు క్యాడర్ కూడా కోరుతున్నారు. ఒకటి పార్టీ పేరు మార్పు దెబ్బతీసిందన్న ఆందోళన అందరి నేతల్లో వ్యక్తమవుతుంది. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ గా మార్చడంతోనే మొన్నటి ఎన్నికల్లో ఓటమి చవి చూశామన్నది ఎక్కువ నేతల అభిప్రాయం. తమ మనసులో మాటను పార్లమెంటు నియోజకవర్గాల సన్నాహక సమావేశాల్లోనూ కొందరు నేరుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎదుట లేవనెత్తారు. అయితే అందుకు కేసీఆర్ అంగీకరించాల్సి ఉంది. ఒకసారి పేరు మార్చి మళ్లీ వెనక్కు పోవడం ఎందుకన్న ఆలోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. బీఆర్ఎస్ పేరు మీదనే మరొకసారి గెలిపించి చూపిద్దామని ఆయన తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. కానీ ఎక్కువ మంది నేతలు మాత్రం మళ్లీ టీఆర్ఎస్ గా మార్పు చేయాలన్న సౌండ్ మాత్రం ఎక్కువగానే వినిపిస్తుంది. జిల్లాల పర్యటనలు చేపడితేనే నేతల వలసలు ఆగుతాయని చెబుతున్నారు. మొన్నటి నల్లగొండ జిల్లా తరహాలోనే ప్రతి జిల్లాలో ఏదో ఒక సమస్యను తీసుకుని పర్యటిస్తే అక్కడి నేతలు మళ్లీ యాక్టివ్ అవుతారని, క్యాడర్ లో కూడా జోష్ పెరుగుతుందని సీనియర్ నేతలు చెబుతున్నారు.

## ఉద్యోగులను అభినందించిన జిఎం సుధాకర్ రావు



**కమాన్ పూర్ :** ఓ.సి.పి - 1 ఉద్యోగులను ఆర్.జీ-3 ఏరియా జీ.ఎం ఎన్. సుధాకర రావు సోమవారం అభినందించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించినందుకు గాను ఓసిపి-1 ఉద్యోగులు అందరికీ ఆర్. జీ -3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎన్. సుధాకర్ రావు అభినందలు తెలియజేశారు. సోమవారం రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 ఉపరితల గని ఆవరణలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఆర్. జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర్ రావు పాల్గొని, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంలో భాగస్వాములై అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఉద్యోగులకు జ్ఞాపికతో పాటు స్వీట్ ప్యాకెట్ల ను అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఓ సి పి-1 ఉపరితల గనికి నిర్దేశించిన 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి గాను 123 శాతం తో 37 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించినందుకు గాను అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు. మున్ముందు కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో, సమిష్టి కృషితో సాధించుకోవాలని కోరారు. వేసవికాలములో పెరుగుతున్న ఉష్ణోగ్రత దృష్ట్యా సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగులందరికీ మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తుందనీ అన్నారు. దీనిలో భాగంగా పలువురు ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్ల ను అందజేసి, పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఓ సి పి-1 ఉపరితల గనికి నిర్దేశించిన 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి గాను 123 శాతం తో 37 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించినందుకు గాను అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు.

## గులాబీకి తెలుసుస్తొన్న నొప్పి...

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నేతలు వరస పెట్టి పార్టీని వీడి వెళుతున్నారు. కేవలం ఒక్కసారి ఓటమితో నాయకత్వంపై నమ్మకం లేదంటూ జెండాలు పక్కన పడేసి, తమకు ఇచ్చిన టిక్కెట్లు చించేసి మరీ కాంగ్రెస్ లోకి వెళుతున్నారు. మొన్ననే ఆ మధ్య పీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక మాట చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలయిన రోజు ఒక గేటు తెరిచామని, ఇక కాస్కో కేసీఆర్ అని బహిరంగంగానే రేవంత్ ఛాలెంజ్ విసిరారు. అందుకు అనుగుణంగానే పెద్దయెత్తున నేతలు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరుతున్నారు. తాము ఊహించని పేర్లు కూడా చేరికల జాబితాలో వినిపిస్తుండటంతో గులాబీ పార్టీ నేతలకు గూబ గుయ్యిమనేలా అనిపిస్తుందట. 2014లో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి ప్రభుత్వాన్ని ఇతర రాష్ట్రాల రాజకీయాలకు భిన్నంగా నడుపుతారనుకున్నారు. కానీ నాడు ఒక పార్టీ అంటూ లేదు.. టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, టీడీపీ... చివరకు కమ్యునిస్టులను కూడా కేసీఆర్ కాకా వదిలిపెట్టలేదు. ఎమ్మెల్యేలంతా తన దొడ్లోనే ఉండాలనుకునే మనస్తత్వానికి వచ్చేసిన కేసీఆర్ ఎవరినీ వదలకుండా అడ్డగోలుగా పార్టీలో చేర్చుకున్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పార్టీలను ఏకంగా శాసనసభపక్షాలనే తమలో కలిపేసుకున్నది కూడా ఎవరూ మర్చిపోలేరు.



# మౌత్ వాష్ ను ఉపయోగిస్తే లాభమా? నష్టమా? తెలుసుకోండి మరి



: నోటిని శుభ్రపరచుటలో మౌత్ వాష్ ఎంతవరకు అవసరం ?, మౌత్ వాష్ వలన కలిగే ఉపయోగాలు మరియు దుష్ప్రభావాలు ఎలా ఉంటాయి ?, మౌత్ వాష్ నిజంగా నోటిలోని బాక్టీరియాను, క్రిములను చంపుతుందా ? వంటి అంశాల గురించిన పూర్తి వివరాలను తెలుసుకోవడంలో ఈ వ్యాసం దోహదం చేస్తుంది.మొత్తం ఆరోగ్యానికి నోటి పరిశుభ్రత కీలకమైన పాత్ర పోషిస్తుంది అనడంలో ఏమాత్రం ఆశ్చర్యం లేదు. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది అని సామెత, అలాగే నోరు శుభ్రంగా ఉంటే శరీరం కూడా అనారోగ్యాలపాలు కాకుండా ఉంటుంది. మౌత్ వాష్ యొక్క ప్రాముఖ్యత మరియు దాని ఆవశ్యకత గురించిన పూర్తి వివరాలు మీకోసం.మౌత్ వాష్, కావిటీస్ కలిగించే క్రిములతో వ్యతిరేకంగా పోరాడే, పోరాట సామర్థ్యాలను కలిగి ఉంటుంది. కొన్ని మౌత్ వాష్లు ఫ్లోరైడ్ ద్వారా, క్రిములను నాశనం చేయడంలో ప్రయోజనాన్ని అందిస్తాయి. అయితే కొన్ని మాత్రం దంతాలపై ఫలకాల ఆకృతిని నిరోధించే క్రిములను అడ్డుకోవడంలో సహాయాన్ని అందివ్వగలవు. కానీ, అధిక ఆల్కహాల్ కంటెంట్ కలిగిన, మరియు బలమైన యాంటీబాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉన్న మౌత్ వాష్లు, వాటి అధిక ఘాడత తత్వాల కారణంగా నోటి లోపలి కణజాలాలను అసౌకర్యానికి గురిచేయగలవు.కొందరు మద్యవయస్కులపై, మౌత్ వాష్ ఉపయోగాలు మరియు దుష్ప్రభావాల గురించిన అవగాహన కోసం శాస్త్రీయ ప్రయోగాలు జరపడం కూడా జరిగింది. ప్రజలలో మౌత్ వాష్ వినియోగం గురించిన అపోహలను తొలగించుట, ఈ పరిశోధన వెనుక ఉన్న ఆలోచనగా చెప్పబడింది.ఆరోగ్యకరమైన చిగుళ్ళు మరియు దంతాల కొరకు మౌత్ వాష్ వినియోగానికి సంబంధించి అనేక దురభిప్రాయాలు, అపోహలు హల్చల్ చేస్తున్నాయి. కానీ మౌత్ వాష్ వినియోగాన్ని నిర్ణయించడానికి, నోటి పరిశుభ్రత కీలకపాత్ర పోషించినట్లు అధ్యయనాలు పేర్కొన్నాయి.పైగా మౌత్ వాష్ వాణిజ్య ప్రకటనలు కూడా మౌత్ వాష్ వినియోగించకుండా పూర్తి నోటి పరిశుభ్రతను సాధించడం కుదరదు అని ప్రజల్లోకి చేరేలా ప్రయత్నిస్తున్నాయి. ఈ నమ్మకం గురించిన మరిన్ని వాస్తవాలను తెలుసుకోవడానికి ఈ వ్యాసం దోహదపడుతుంది.మౌత్ వాష్ ను ఉపయోగిస్తే లాభమా? నష్టమా? తెలుసుకోండి మరి మౌత్ వాష్ ఎలా పనిచేస్తుంది? ఒక మౌత్ వాష్ అనేది రిన్సింగ్(పుక్కిలించడం)తో సమానంగా చెప్పవచ్చు, కానీ ఇది మీ రోజువారీ నోటి పరిశుభ్రతలో భాగంగా, బ్రష్ చేయడం మరియు రెండుసార్లు ఫ్లాసింగ్ వంటి చర్యలను భర్తీ చేయలేదు. నిజానికి, నోటి దుర్వాసనను పోగొట్టే క్రమంలో భాగంగా మాత్రమే మౌత్ వాష్ వినియోగించడం జరుగుతుంది. కొన్ని మౌత్ వాషులు, ప్రత్యేకించి ఫ్లోరైడ్ కంటెంట్ కలిగి ఉంటుంది. ఇవి వైద్యుల సలహా మేరకు వినియోగించడం జరుగుతుంటుంది. ఇవి, పళ్ళను బ్యాక్టీరియా ద్వారా ప్రభావితం చేసే ఆమ్లతత్వాల నుండి దంతాలను రక్షించగలవు. మీరు గమ్ సమస్యలను లేదా నోటి సంక్రమణ వ్యాధులతో బాధపడుతుంటే మీ దంతవైద్యుడు నిర్దిష్టమైన మౌత్ వాష్లను సూచించవచ్చు.కొన్ని మౌత్ వాష్లు మాత్రం ఫ్లోరైడ్ నుండి వ్యతిరేక ప్రయోజనాలను అందిస్తాయి, అయితే మిగిలినవి దంతాల ఫలకాన్ని దెబ్బతీసే క్రిములను నాశనం చేయడంలో సహాయపడుతాయి.అనేక మౌత్ వాష్లు ఆల్కహాల్ కంటెంట్ కలిగి ఉంటాయి, అనుకోకుండా కొందరు మింగిన సందర్భంలో సమస్యలను కలిగించవచ్చు. అయితే, ఆల్కహాల్ రహిత మౌత్ వాష్లు కూడా అందుబాటులో ఉన్నాయని గుర్తుంచుకోండి. సున్నితమైన చిగుళ్ళు ఉన్నవారికి సహజ సిద్దమైన మౌత్ వాషులు సరిపోతాయి. సహజసిద్దమైన మౌత్ వాష్లలో అలోవేరా మరియు చమోమిలే(చామంతి) వంటి పదార్థాలు ఉన్నాయి.మౌత్ వాష్ ను ఉపయోగిస్తే లాభమా? నష్టమా? తెలుసుకోండి మరి ఆరోగ్యకరమైన దంతాలు మరియు చిగుళ్ళ కోసం మౌత్ వాష్ ఎంతవరకు అవసరం?మీరు నోటి పరిశుభ్రతను పాటిస్తున్నవారైన ఎడల, రోజులో కనీసం రెండు సార్లు బ్రష్ చేసే అలవాటు కలిగి, అప్పుడప్పుడు పుక్కిలించడం వంటివి చేస్తూ ఎప్పటికప్పుడు దంతాలను శుభ్రంగా ఉంచేలా ప్రయత్నిస్తుంటారు. మీకు మౌత్ వాష్లతో అంతగా అవసరం కూడా ఉండదు. మౌత్ వాష్లు మీ దంతాల ఉపరితలం మీద మాత్రమే ప్రభావవంతంగా పని చేస్తాయి. ఇదివరకే బ్యాక్టీరియా కారణంగా ఫలకాల ఏర్పాటు ఉంటే, వాటి విషయంలో మౌత్ వాష్లు అంత సమర్దవంతంగా పనిచేయవు కూడా.మౌత్ వాష్లు, చెడు శ్వాసను తొలగించుటలో సమర్థవంతంగా పనిచేస్తాయి. కానీ, క్రిములను పూర్తి స్థాయిలో నివారించడంలో సమర్థవంతమైనది కాదు. అయినప్పటికీ, మీరు మౌత్ వాష్లు ఉపయోగించడం కొనసాగించాలనుకుంటే, యాంటీ బాక్టీరియల్ తత్వాలు కలిగి ఉన్నదాన్ని ఎంచుకోవడం ఉత్తమం, తద్వారా ఇది క్రిములతో కూడిన దంత ఫలకాలతో కూడా యుద్ధం చేయగలదు.మౌత్ వాష్ యొక్క ఉపయోగాలు :మౌత్ వాష్ అనేది నోటి పరిశుభ్రతను కాపాడుకునే క్రమంలో అనేక మందికి ఒక అలవాటుగా ఉంటుంది. మౌత్ వాష్ ఉపయోగించడం వలన కలిగే లాభాలు క్రింద పొందుపరచడం జరిగింది. మౌత్ వాష్, కావిటీస్ సమస్యలతో పోరాడే పోరాట సామర్థ్యం కలిగి ఉంటాయి.


## సతీ సావిత్రి కథ..!

సావిత్రి కన్నా సతీ సావిత్రి అంటేనే అందరికీ ఆమె గుర్తొస్తుంది. పురాణాల్లో ఈ పాత్రకు ఒక ప్రత్యేకత ఉంది. అశ్వపతి, మాళవిల గారాల పట్టీ సావిత్రి. అశ్వపతి మద్ర దేశానికి రాజు. ఈ దంపతులకు అన్నీ ఉన్నా సంతానం లేదనే ఒక బాధ ఉండేది. దీంతో వీరు పూజలు చేస్తారు. అయినా ఫలితం ఉండదు. ఒక రుషి సూచన మేరకు 18 సంవత్సరాలు ఉపాసనం చేస్తారు. అప్పుడు సావిత్రి వీరికి పుడుతుంది. ఆమెను ఎంతో అల్లారుముద్దుగా పెంచుతారు. సావిత్రికి పెళ్లి వయస్సు రాగానే ఆమెను కోరుకున్న వాడికి ఇచ్చి పెళ్లి చేయాలనుకుంటాడు అశ్వపతి. సావిత్రికి సత్యవంతునుడి గురించి తెలిసి ఉంటుంది. అతన్నే పెళ్లి చేసుకుంటాను అంటుంది సావిత్రి. సత్యవంతుడి పేరు చిత్రాశ్వుడు. అయితే ఆయన ఎప్పుడూ సత్యమే మాట్లాడడం వల్ల ఆ పేరు వచ్చింది. సరే తల్లి నీ కోరిక మేరకు నువ్వు కోరుకున్న అతనితోనే పెళ్లి చేయిస్తానని అంటాడు అశ్వపతి. అయితే సత్యవంతుడు పట్టుమని మరో ఏడాది కూడా బతకడని అశ్వపతికి తెలుస్తుంది. అతని ఆయువు తీరిపోయిందని త్వరలో మరణిస్తాడని అశ్వపతికి తెలియడంతో పెళ్లికి నిరాకరిస్తాడు. అయితే సావిత్రి మాత్రం తాను అతన్ని తప్ప మరొకరిని పెళ్లి చేసుకోనని చెబుతుంది. దీంతో చివరకు సత్యవంతుడితో సావిత్రి వివాహం జరిపిస్తాడు అశ్వపతి. సత్యవంతుడికి పెద్దగా ఆస్తిపాస్తులుడవు. అలా అని అత్తింటివారు ఇస్తే తీసుకునే రకం కాదు. మొత్తానికి సత్యవంతుడితో పాటు అరణ్యంలో బతికింది సావిత్రి. భర్తనే లోకంగా బతికింది. సావిత్రి మామ రాజ్యాన్ని కోల్పోతాడు. అంధుడవుతాడు. భర్త, అత్తమామలనే దైవంగా భావించి వారికి సేవలు చేస్తూ ఉంటుంది సావిత్రి. ఏమీ లేకున్నా తనను దేవతలా చూసుకున్న భర్తను చూసి మురిసిపోతుంది సావిత్రి. ఇంతలోనే సత్యవంతుడికి మరణం దగ్గర పడుతుంది. దీంతో సావిత్రి వారం రోజుల పాటు ఉపవాసం చేస్తుంది. చివరి రోజున సత్యవంతుడి అనారోగ్యంతో అల్లాడిపోతాడు. మరణం తన భర్త దరి చేరిందని తెలుసుకున్న సావిత్రి భర్తను తన ఒళ్లో పెట్టుకుని పడుకోబెట్టుకుంటుంది. అయితే యముడు ఎదురుగా వచ్చి నిలబడతాడు. ఎవరు నువ్వు అని సావిత్రి ఆయన్ని అడుగుతంది. యముడు ఆశ్చర్యపోతాడు. “నేను ఎవ్వరికీ కనపడను. అలాంటిది ఈమెకు ఎలా అగుపించాను” అని అనుకుంటాడు. సావిత్రి ఎంతో పతివ్రత కాబట్టి తాను కనపడ్డానని తెలుసుకుంటాడు. తర్వాత తాను ఎందుకు వచ్చానో యముడు చెప్పి సత్యవంతుడి ప్రాణాలను తీసుకుని వెళ్లిపోతుంటాడు. ఇదంతా గమనించిన సావిత్రి యముడి వెంట ఏడ్చుకుంటూ వెళ్తుంది. ఎందుకు నా వెనుక వస్తున్నావు అంటూ యముడు కోప్పడుతాడు. నా భర్త వెంట నడవడమే నా ధర్మం అంది.ఎంతకూ వెనుదిరిగిపోకపోవడంతో యముడు నీకు ఏదైనా వరం కావాలో కోరుకోమంటాడు. అయితే నీ భర్త ప్రాణం కాకుండా ఏదైనా సరే కోరుకో అంటాడు. గుడ్డివారైనా తన అత్తమామలకు కళ్లు రావాలి అని కోరుకుంటుంది. సరే అని ప్రసాదిస్తాడు. అయినా కూడా యముడి వెంటే వెళ్తుంది సావిత్రి. మళ్లీ ఏమైంది సరే ఇంకో వరం కోరుకో అంటాడు యముడు. మా మామయ్య తన రాజ్యాన్ని మళ్లీ దక్కించుకునేలా చెయ్యండి అని కోరుతుంది. సరే అని ప్రసాదిస్తాడు. అయినా సావిత్రి యముడి వెంటే వెళ్తూ ఉంటుంది. సరే మరో వరం కోరుకో ఇస్తానంటాడు. ఈసారి యముడు నీ భర్త ప్రాణం తప్ప అనే మాట మరిచిపోతాడు. దాంతో సావిత్రి వెంటనే నా భార్త ప్రాణం తిరిగి ఇవ్వండి అని మొక్కుతుంది. యముడు తాను ఇచ్చిన మాట ప్రకారం సావిత్రి భర్త ప్రాణాలు తిరిగి ఇచ్చేస్తాడు. సావిత్రి ఎంతో పతివ్రత కాబట్టే యముడు కూడా వరాలిచ్చాడు. ఆమెపాతివ్రత్యం చరిత్రలో అలా నిలిచిపోయింది. ఆమెను ఎంతో అల్లారుముద్దుగా పెంచుతారు. సావిత్రికి పెళ్లి వయస్సు రాగానే ఆమెను కోరుకున్న వాడికి ఇచ్చి పెళ్లి చేయాలనుకుంటాడు అశ్వపతి. సావిత్రికి సత్యవంతునుడి గురించి తెలిసి ఉంటుంది. అతన్నే పెళ్లి చేసుకుంటాను అంటుంది సావిత్రి. ఈసారి యముడు నీ భర్త ప్రాణం తప్ప అనే మాట మరిచిపోతాడు.

## కార్తీక మాసంలో ఆ కూరగాయలు వాడకూడదు...

కార్తీక మాసం పరమేశ్వరునికి ప్రీతికరమైనది. ఆ కార్తీక మాసంలో శివుని ఆరాధించిన వారికి ఈతిబాధలు, గ్రహదోషాలు తొలగిపోతాయన్నది విశ్వాసం. ముఖ్యంగా చాలామంది ఈ మాసంలో తులసి మాలలు ధరించి ఉసిరి చెట్టును పూజిస్తుంటారు. ఇలా చేస్తే సకలసంపదలు చేకూరుతాయని విశ్వాసం.కార్తీకమాసంలో కార్తీక పురాణం 30 అధ్యాయాల్లో రోజుకు ఓ అధ్యాయం పారాయణం చేస్తే శుభదాయకమని చెప్తున్నారు. ఈశ్వరుని అశుతోషుడు అని కూడా పిలుస్తారు. భక్తులు కోరిన వరాలను తక్షణమే ప్రసాదించే భగవానుడు పరమేశ్వరుడే. కనుక శివ మంత్రాన్ని స్మరిస్తూ స్వామివారికి అలంకారాలు, నైవేద్యాలు సమర్పించి పూజలు చేయాలని పురాణాలలో చెప్పబడి వుంది. కార్తీక నియమాన్ని పాటించేవారు వీటిని తీసుకోకూడదు. అవేంటంటే.. ఇంగువ, ఉల్లి, ముల్లంగి, ఆనపకాయ, మునక్కాయ, వంకాయ, గుమ్మడి కాయ, చిక్కుడు, వెలగపండ్లు వంటి వాటిని వంటల్లో చేర్చుకోరాదు. అలానే మిగిలిన అన్నం, మాడన్నం, మినుములు, పెసలు, శెనగలు, ఉలవలు కూడా వాడకూడదు. ముఖ్యంగా కార్తీక నెలలో వచ్చే ఆదివారం నాడు, సప్తమినాడు ఉసిరికాయ, అష్టమినాడు కొబ్బరిని వాడకూడదని శాస్త్రం చెబుతోంది.

## నోటిలో అధిక లాలాజలం ప్రవించడానికి కారణాలివే, ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరి




సామాజిక ఆందోళనలతో కూడుకుని అసహనం ఎక్కువగా కలిగి ఉండేవారు ఎక్కువ స్థాయిలో లాలాజలం ఉత్పత్తి చేయడం జరుగుతుందని చెప్పబడింది. దీనికి భయం, అసహనం, అసౌకర్యం మొదలైన అంశాలు తోడు కావొచ్చు. హైపర్సలైవేషన్ (లాలాజలం అధికంగా ఉత్పత్తి అవడం) కారణంగా మీ నోటి దిగువ పెదవుల నుండి లాలాజలం బయటకు వచ్చేలా చేస్తుంది. సహజంగా చొంగ కారడం అని వ్యవహరిస్తుంటారు.పరిస్థితులను అనుసరించి, హైపర్సాలైవేషన్ అనేది శాశ్వతంగా, లేదా తాత్కాలికమైనదిగా ఉంటుంది. ఈ కారణాన్ని గుర్తించడం ద్వారా రోగులకు ఉత్తమమైన చికిత్సను అందివ్వవచ్చు. ఇది నలుగురితో మాట్లాడడానికి ఇబ్బందిని కలిగించడమే కాకుండా, వేరే ఇతర అనారోగ్య పరిస్తితులకు కూడా దారితీస్తుంది. ముఖ్యంగా రోజువారీ కార్యకలాపాలలో తీవ్ర అడ్డంకిగా మారే అవకాశాలు ఉన్నాయి.హైపర్సాలైవేషన్ అంటే ఏమిటి ?హైపర్సాలివేషన్ అనగా లాలాజలం అధిక స్రావానికి గురవడం. ప్రత్యేకించి ఒక వ్యాధిగా పరిగణించకపోయినా కూడా, హైపర్సాలైవేషన్ ఒక రకమైన అంతర్లీన పరిస్థితికి చిహ్నంగా పరిగణించబడుతుంది. వ్యయ ప్రయాసలు లేకుండానే చికిత్స తీసుకునేలా ఉంటాయి. కానీ చికిత్సను తీసుకొని ఎడల, ఇతరులు మీతో మాట్లాడేందుకు కూడా సుముఖత వ్యక్తం చేయని పరిస్థితులు దాపురిస్తుంటాయి. పరిస్థితి చేయి దాటినప్పుడు మాత్రమే, వైద్యుడు శస్త్ర చికిత్సను సూచించవచ్చు.లాలాజల గ్రంధుల ద్వారా మన నోటిలోకి స్రవించబడే స్పష్టమైన ద్రవంగా లాలాజలం కనిపిస్తుంది. ఆహారాన్ని నమిలేందుకు, అనుకూల వాతావరణాన్ని నోటిలో కలుగజేసేందుకు లాలాజలం ఉత్తమంగా సహాయపడుతుంది. లాలాజలంలోని ఎంజైముల ఉనికిని జీర్ణక్రియలో సహాయపడుతాయి.నోటి నుండి క్రిములను తొలగించడంలో కూడా లాలాజలం ఉత్తమంగా పనిచేస్తుంది. ఇది నోటి గాయాల చికిత్సలో కూడా సహాయపడుతుంది. అంతేకాకుండా విషానికి మరియు చికాకులకు వ్యతిరేకంగా ఒక అవరోధం వలె పనిచేస్తుంది కూడా. లాలాజలం నోరు పొడిబారకుండా చూడడంలో సహాయం చేస్తుంది.ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి లాలాజల ఉత్పత్తి, సగటున 0.75 నుండి 1.5 లీటర్లు. ఆహారం తీసుకునేటప్పుడు, దీని ఉత్పత్తి శిఖరాగ్ర స్థాయిలో ఉంటుంది. అదేవిధంగా మనం నిద్రపోతున్న సమయంలో అతి తక్కువగా ఉంటుంది. మీరు అధిక లాలాజల ఉత్పత్తితో బాధ పడుతున్న ఎడల, మాట్లాడటం మరియు తినడం కూడా కష్టంగా ఉంటుంది. హైపర్సలైవేషన్ చర్మ వ్యాధులకు, పెదాలపై పూతలు, పుండ్లు ఏర్పడడానికి కూడా కారణమవుతుంది. ఎక్కువ మోతాదులో చొంగ కారడం కారణంగా సామాజికంగా ఆత్మ విశ్వాసం దెబ్బతినడానికి కూడా కారణం అవుతుంది. హైపర్సాలైవేషన్ యొక్క కారణాలు :మితిమీరిన లాలాజల ఉత్పత్తికి ప్రాథమిక కారణాలు :గర్భంగర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్నెస్ మరియు వికారం వంటి సమస్యలు అధిక లాలాజల ఉత్పత్తికి కారణమవుతుంది. గర్భాశయ హార్మోన్లు మీ లాలాజల గ్రంథుల పనితీరుని సైతం ప్రభావితం చేయగలవు. గ్యాస్ట్రో ఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి :ఎసోఫాగియల్ లైనింగ్లో, నిరంతరంగా రిఫ్లక్స్ జరగుతున్న ఎడల, క్రమంగా ఈపరిస్థితి హైపర్సాలైవేషన్ ప్రేరేపిస్తుంది. అటువంటి సందర్భాలలో, దీనిని నీటి గొలుసుగా పిలవడం జరుగుతుంది. నోటిలో ఉత్పత్తి జరిగే లాలాజలం ఏమాత్రం రుచి లేకపోవడం లేదా పుల్లటి రుచి అనుభవానికి లోనుచేయడం జరుగుతుంటుంది. ్ అధిక పిండి పదార్ధాలు తీసుకోవడం :అధిక పిండి పదార్థాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం కూడా మీ నోటిలో లాలాజలం ఉత్పత్తిని కూడా పెంచుతుంది.ప్యాంక్రియాటైటిస్ :ఇది లాలాజల గ్రంధులు పూర్తిస్థాయిలో పనిచేయకపోవటానికి కారణం కావచ్చు. అనేక సంవత్సరాల పాటు మద్యపానం అధికంగా తీసుకోవడం మూలంగా ప్యాంక్రియాటైటిస్ సమస్యకు కారణమవుతుంది. నోటి అల్సర్స్ ( పుండ్లు ) :నోటిలో పుండ్లు ఉన్నప్పుడు మరింత ఎక్కువగా లాలాజల ఉత్పత్తి జరుగుతుంది. అనగా, బాధాకరమైన నోటి పూతల విషయంలో హైపర్సలైవేషన్ ఖచ్చితంగా ఉంటుంది. క్రమంగా అటువంటి పుండ్ల లక్షణాలు సాధారణంగా పులిసిన భావనని కలిగిస్తుంటాయి. క్రమంగా ఆ ప్రాంతంలో ఎర్రటి బంప్ వలె ఏర్పడుతుంది కాలేయ వ్యాధిలాలాజల స్రావం అనేది స్వయం ప్రతి నాడీ వ్యవస్థ ద్వారా నియంత్రించబడుతుంది. కాలేయ వ్యాధి అధిక లాలాజల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఓరల్ ఇన్ఫెక్షన్లు :నోటి మంట లేదా వాపుతో కూడిన ఇన్ఫెక్షన్లు అధిక లాలాజల స్రావానికి దారితీస్తుంది. టాన్సలిటిస్ వంటి ఓరల్ ఇన్ఫెక్షన్లు హైపర్సలైవేషన్ సమస్యకు కారణమవుతాయి. నోటిలో హెర్పెస్ వంటి వైరల్ సంక్రమణ రూపంలో కూడా ఓరల్ ఇన్ఫెక్షన్లు ఉంటాయి. హెర్పెస్, నోటి చుట్టూ వాపు మరియు పుండ్లు ఏర్పడడానికి కారణమవుతుంది. సెరోటొనిన్ సిండ్రోమ్ఇది నాడీ వ్యవస్థలో అధిక సెరోటోనెర్జిక్ చర్యలను సూచించే లక్షణం కలిగిన ప్రాణాంతకమైన వ్యాధిగా చెప్పబడింది. ఈ స్థితిలో, రోగి మానసిక స్థితిలో మార్పులను ఎదుర్కోవలసి ఉంటుంది. ముఖ్యంగా న్యూరోమస్కులర్ హైపర్ యాక్టివిటీ మరియు ఆటోనామిక్ అస్థిరతలను (మానసిక జాడ్యం) ఎదుర్కొంటుంది. ఇటువంటి నరాల లక్షణాలు ఉన్న రోగులలో, హైపర్సలైవేషన్ అనేది చాలా సాధారణమైన అంశంగా ఉంటుంది.హైపర్సాలివేషన్ నిర్ధారణ ఎలా జరుగుతుంది ?అన్నిటికన్నా ముఖ్యమైనది వ్యాధి నిర్ధారణ. దీనికి అంతర్లీన అనారోగ్య పరిస్థితులు కూడా కారణంగా మారవచ్చు, మరియు వాటికి సంకేతంగా కూడా ఉండవచ్చు. కొన్ని అరుదైన సందర్భాల్లో, అధిక లాలాజల ఉత్పత్తి కారణాలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను సూచిస్తాయి. హైపర్సలైవేషన్ సమస్యను గుర్తించడానికి మీ వైద్యుడు ఈ క్రింది వాటిని పరిశీలించడం జరుగుతుంది :్ మీ దంతాలు, నోరు మరియు పరిసర చర్మం్ మీ మ్రింగే సామర్థ్యం, నాలుక నియంత్రణ మరియు దవడ స్థిరత్వం ్ తల భంగిమ్న చురుకుదనం మరియు భావోద్వేగ స్థితిమీ వైద్యుడు మరికొన్నిఇతర వివరాలను కూడా అడుగువచ్చు, వాటిలో కొన్ని దిగువ పేర్కొనబడ్డాయి.్ హైపర్సలైవేషన్ సంభవించే అవకాశం ఉన్నప్పుడు, పరిస్థితి వ్యవధి మరియు సమయం్ మీరు వాడుతున్న మందుల వివరాల గురించి అడుగవచ్చు. ఒక్కోసారి మందుల ప్రతికూలతలు శాతం సమస్యకు కారణంగా ఉండవచ్చు.్ ఉత్పత్తి చేసే అదనపు లాలాజలం మొత్తం్ పరిస్థితి కొనసాగే సమయం్ రోజువారీ జీవితంలో హైపర్సాలివేషన్ యొక్క ప్రతికూల ప్రభావాలుహైపర్సలైవేషన్ కారణాన్ని గుర్తించిన తర్వాత, మీ వైద్యులు మీకు చికిత్సను ఖరారు చేసే ముందు, క్రింద పేర్కొన్న విధంగా, కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది.్ వ్యక్తి మానసిక స్థితి మరియు రోగి వయస్సు్ పరిస్థితి యొక్క చిక్కులు మరియు తీవ్రత్న మెరుగుదల అవకాశాలు మరియు పరిధ్న నరాల సంబంధిత పరిస్థితుల గురించిన అవగాహన్న దీర్ఘకాలిక లేదా తాత్కాలిక హైపర్సలైవేషన్ హైపర్సాలివేషన్ చికిత్స ఎలా ?అంతర్లీన పరిస్థితికి చికిత్స అవసరం ఉంటుంది. ఈ పరిస్థితిపై ఆధారపడి, ఈ క్రింద సూచించబడిన వాటిలో ఏ చికిత్సనైనా చేయవచ్చు :్ చికిత్స :స్పీచ్ థెరపీ చికిత్స మరియు ప్రవర్తనా సరళి సవరణా చికిత్స ప్రధానంగా ఉంటుంది.్ ఔషధ ప్రయోగం :లాలాజలం ఉత్పత్తిని తగ్గించడానికి యాంటి ఖోలినెర్జిక్ మందులను సూచించబడతాయి.్ గృహ నివారణలు :పుష్కలంగా నీటిని తాగడం లాలాజల ఉత్పత్తిని తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. మౌత్ వాష్ ఉపయోగించి నోటిని శుభ్రపర్చడం తాత్కాలికంగా నోటిని పొడిగా ఉంచడంలో సహాయపడుతుంది.కొన్ని అరుదైన మరియు విపత్కర పరిస్థితుల్లో, శస్త్రచికిత్స కూడా హైపర్సలైవేషన్ వెనుక ఉన్న కారణానికి, చికిత్స చేయడానికి చివరి మార్గంగా ఉండవచ్చు. మరియు ఏకైక కారణం కూడా అదే కావొచ్చు. కావున పరిస్థితి చేయి దాటకుండానే వైద్యుని సంప్రదించడం మేలు.ఈ వ్యాసం మీకు నచ్చినట్లయితే మీ ప్రియమైన వారితో పంచుకోండి. ఇటువంటి అనేక ఆసక్తికర, ఆరోగ్య, జీవన శైలి, ఆద్యాత్మిక, జ్యోతిష్య, ఆహార, వ్యాయామ, లైంగిక తదితర సంబంధిత విషయాల కోసం బోల్డ్స్కై పేజీని తరచూ సందర్శించండి. ప్రత్యేకించి ఒక వ్యాధిగా పరిగణించకపోయినా కూడా, హైపర్సాలైవేషన్ ఒక రకమైన అంతర్లీన పరిస్థితికి చిహ్నంగా పరిగణించబడుతుంది. వ్యయ ప్రయాసలు లేకుండానే చికిత్స తీసుకునేలా ఉంటాయి. కానీ చికిత్సను తీసుకొని ఎడల, ఇతరులు మీతో మాట్లాడేందుకు కూడా సుముఖత వ్యక్తం చేయని పరిస్థితులు దాపురిస్తుంటాయి. పరిస్థితి చేయి దాటినప్పుడు మాత్రమే, వైద్యుడు శస్త్ర చికిత్సను సూచించవచ్చు.లాలాజల గ్రంధుల ద్వారా మన నోటిలోకి స్రవించబడే స్పష్టమైన ద్రవంగా లాలాజలం కనిపిస్తుంది.

# రిలీజ్ డేట్ అప్‌డేట్..


మెగా ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న సినిమాల్లో గేమ్ ఛేంజర్ ఒకటి. దాదాపు మూడేళ్లుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం రిలీజ్ డేట్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. మరి ఈ సినిమాను ఎప్పుడు రిలీజ్ చేస్తారు? గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.. శంకర్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. ప్రస్తుతం వైజాగ్‌లో షూటింగ్ జరుగుతోన్న ఈ చిత్రంపై మెగా ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత చరణ్ చేస్తున్న సినిమా ఇదే కావడంతో దానికి మంచి ఉంటుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. ఇక దాదాపు మూడు ఏడేళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం విడుదల తేదీ ఇంకా ప్రకటించలేదు. అయితే తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను లాక్ చేయాలని భావిస్తున్నారట.

దసరా లేదా!... గేమ్ ఛేంజర్ షూటింగ్ చివరి దశకి చేరుకోవడంతో దిల్ రాజు- రామ్ చరణ్ ఈ సినిమా విడుదల తేదీపై నిర్ణయం తీసుకోవాలనుకుంటున్నారట. పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా పూర్తయిపోతే గేమ్ ఛేంజర్‌ని ఈ దసరాకి దింపుదామని దిల్ రాజు అనుకుంటున్నారట. ఒకవేళ ఆ డేట్ మిస్ అయితే 2025 సంక్రాంతికి రిలీజ్ చేద్దామని ప్లాన్ చేస్తున్నారట.

ఒకవేళ దసరాకి రిలీజైతే ఎన్టీఆర్ 'దేవర'తో గేమ్ ఛేంజర్ పోటీ పడాల్సి వస్తుంది. అది జరగకపోతే వచ్చే ఏడాది సంక్రాంతికి మెగా ఫ్యాన్స్‌కి ఫీస్టయే అవుతుంది. ఎందుకంటే మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ కాబోతుంది. అదే టైమ్‌కి గేమ్ ఛేంజర్ కూడా వస్తే ఇక మామూలుగా ఉండదు. మరి ఈ రెండింటిలో ఏ డేట్ ఫిక్స్ అవుతుందో చూడాలి. ఇక చరణ్-బుచ్చి బాబు కాంబోలో వస్తున్న ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. క్యాస్టింగ్ సెలక్షన్‌లో బుచ్చి బాబు బిజీగా ఉన్నాడు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా జాన్వీ కపూర్‌ను ప్రకటించారు. అలానే ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. ఇక మిగిలిన పాత్రలకి కూడా నటీనటుల ఎంపిక



జరుగుతుంది. ఇక ఈ సినిమాలో సీరియల్ నటుడు అంబటి అర్జున్ కూడా ఓ పాత్ర చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకి 'పెద్ది' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు సమాచారం. నిజానికి ఈ టైటిల్‌ను ఎన్టీఆర్‌తో చేసే సినిమా కోసం బుచ్చి బాబు రిజిస్టర్ చేశారట. కానీ రామ్ చరణ్ సినిమాకి ఈ టైటిల్ సరిగ్గా సరిపోతుందని డిసైడ్ అయ్యారట. దీంతో పెద్ది టైటిల్‌నే ఫిక్స్ చేశారని టాక్ నడుస్తోంది. ఇక రూరల్ డ్రామాగా ఈ చిత్రం రాబోతుంది. రంగస్థలం సినిమాలానే ఇది ఉంటుందని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. ఇక ఈ చిత్రంపై లేటెస్ట్ అప్‌డేట్స్ కోసం వేచి చూడాల్సిందే.



# 'సలార్ -2' ముహూర్తం పెట్టేసారా?

జులైలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారుట. అంతకు ముందు నిరాడంబరంగా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. 'సలార్ -2' ముహూర్తం పెట్టేసారా? వేసవి అనంతరం షురూ చేయబోతున్నారా? అందుకోసం ప్రత్యేకమైన సెట్ నిర్మాణం ప్లాన్ చేస్తున్నారా? అంటే అవుననే లీకులందుతున్నాయి. 'సలార్-2' చిత్రాన్ని 15 నెలల్లోనే పూర్తిచేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని హొంబలే ఫిల్మ్ అభిమానులకు మాటిచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని అధికారికంగానూ ప్రకటించారు. దీంతో మేకర్స్ ఇప్పుడు ఆ మాటను నిలబె ట్టుకునే పనులు మొదలు పెడుతున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి 'సలార్ -2' చిత్రాన్ని తొమ్మిది నెలలు గ్యాప్ తీసుకుని తెరకెక్కించాలని దర్శకుడు ప్రశాంత్ నీల్ ప్లాన్ చేసుకున్నారు. కానీ 'సలార్' విజయం చూసిన తర్వాత అంత గ్యాప్ తీసుకోవడం కరెక్ట్ కాదని ముందు గానే పట్టాలెక్కించాలని నిర్ణయం మార్చుకున్నారు. అప్పటి నుంచి ఈ చిత్రాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారు? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే ఇప్పుడు అందుకు ముహూర్తం కుదిరినట్లు కనిపిస్తుంది. జులైలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారుట. అంతకు ముందు నిరాడంబరంగా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జులై అంటే అప్పటికి వేసవి కాలం కూడా పూర్తవుతుంది. ఎండల ఇబ్బంది ఉండదు ప్రశాంతంగా షూటింగ్ కి వెళ్లొచ్చు. ఈ సినిమా షూట్ అంతా సెట్స్ లోనే చేయాల్సి ఉంటుంది. దీంతో సమ్మర్ లో షూటింగ్ అంటే అసాధ్యమైన పనే. అందుకే ఇలా అన్నిరకాల వెసులు బాటు చూసుకుని ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు దాదాపు ముగింపు దశకు చేరుకున్నట్లు సమాచారం. కథలో అవసరమైన కొన్ని మార్పులు చేసినట్లు వినిపిస్తుంది. 'సలార్ సీజ్ ఫైర్' ఎలాంటి విజయం సాధించిందో తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద 700 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. నిజానికి సలార్ 1000 కోట్లు టార్గెట్ గా రిలీజ్ అయింది. కానీ 700 కోట్ల వద్దనే ఆగిపోయింది. సలా ర్-2 తో అన్ని లెక్కలు సరిచేయాలని నీల్ అండ్ కో ప్లాన్ చేస్తోంది.

# 'అందరికీ ఫ్రీగా పంపిస్తా'..



మంచు విష్ణు భారీ బడ్జెట్ సినిమా 'కన్నప్ప' నుంచి ఇటీవల ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ లుక్‌కి వచ్చిన రెస్పాన్స్‌పై మంచు విష్ణు మాట్లాడారు. అలానే తన తండ్రి మోహన్ బాబు బర్త్ డే సందర్భంగా ఓ గిఫ్ట్ కూడా ప్లాన్ చేసినట్లు చెప్పారు.

'కన్నప్ప' ఫస్ట్‌లుక్‌కి వచ్చిన స్పందనపై హీరో మంచు విష్ణు ఫుల్ హ్యాపీగా ఉన్నారు. దీనిపై ప్రత్యేకంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో కూడా పోస్ట్ చేశారు విష్ణు. కన్నప్ప ఫస్ట్ లుక్‌ను ఇంతగా ఆదరించిన అభిమానులకు థ్యాంక్స్ చెబుతూ మరో ముఖ్యమైన విషయాన్ని చెప్పుకొచ్చారు. కన్నప్ప కథను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లుగా విష్ణు తెలిపారు. "కన్నప్ప ఫస్ట్ లుక్‌కి వచ్చిన రెస్పాన్స్ చూసి చాలా ఆనందంగా అనిపించింది. ఫస్ట్ లుక్ రిలీజ్ చేసేముందు కాస్త భయపడ్డాను. ఎందుకంటే నేను ఎప్పుడూ ఇలాంటి రోల్ చేయలేదు. అంతా ఈశ్వరేచ్ఛ.. ఆయన బ్లెస్సింగ్స్ వల్లే కన్నప్ప మూవీ చేయగలుగుతున్నాను. కన్నప్ప హిస్టరీ గురించి చాలా మంది నన్ను అడుగుతున్నారు. కన్నడ, తెలుగు వాళ్లే కాదు తమిళం, మలయాళం వాళ్లు కూడా కొన్ని ప్రశ్నలు అడుగుతున్నారు. ఇక నార్త్ నుంచి అయితే లెక్క లేనన్ని ప్రశ్నలు వస్తున్నాయి. వాళ్లకి కన్నప్ప గురించి తెలియదు. ఇది నాకు బ్లెస్సింగ్ అనుకుంటున్నాను.. కన్నప్ప గురించి శ్రీకాళహస్తి స్టోరీ గురించి చెప్పే అవకాశం నాకు దక్కింది." అంటూ మంచు విష్ణు చెప్పారు.

బుక్ రిలీజ్ చేస్తా... "కన్నప్ప గురించి ఇంత మందికి ఒక్కొక్కరిగా ఆన్సర్ చేయాలంటే చాలా కష్టం. అందుకే మార్చి 19న నేను కన్నప్ప మీద ఓ కామిక్ బుక్ లాంచ్ చేయబోతున్నాను. ఆ రోజు ఫస్ట్ వాల్యూమ్ రిలీజ్ చేస్తాను. ఇది లిమిటెడ్ ఎడిషన్‌గా రాబోతుంది. ఈ స్టోరీ బుక్ మీద ఎవరికి ఆసక్తి ఉన్నా నాకు డైరెక్ట్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో మెసేజ్ చేయండి. మార్చి 19న నా హీరో బర్త్ డే.. నా ఫాదర్ పుట్టిన రోజు సందర్భంగా కన్నప్ప స్టోరీ బుక్‌ను లాంఛ్ చేస్తాను. నా ఆఫీస్ వాళ్లు బుక్ మీకు కొరియర్‌లో పంపిస్తారు. ఎవరు మెసేజ్ చేస్తే వారికి ఫ్రీగా పంపిస్తాను. ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. మీ అందరికీ కన్నప్ప గురించి చెప్పడం నా బాధ్యత." అంటూ వీడియోలో విష్ణు చెప్పారు. పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మంచు విష్ణు టైటిల్ రోల్ పోషిస్తున్నారు. ఇక శివుడిగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కనిపించబోతున్నారు. అలానే మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ కూడా ఓ కేమియో చేస్తున్నారు. ఇక ఈ చిత్రంలో మోహన్ బాబు, బ్రహ్మానందం, శరత్ కుమార్ వంటి స్టార్ యాక్టర్స్ కూడా నటిస్తున్నారు.

# తిరిగి ఇచ్చేయాలని ప్రయత్నిస్తున్నా



నిహారిక మాజీ భర్త చైతన్య జొన్నలగడ్డ ప్రస్తుతం నెట్టింట్లో యాక్టివ్ అయ్యాడు. ప్రతీ రోజూ ఏదో ఒక పోస్ట్ వేస్తున్నాడు. తన స్థాయి వాళ్లకి అర్థమయ్యేలానే కవిత్వాలు రాస్తున్నాడు. తాజాగా మరో పోస్ట్ వేశాడు. నెట్టింట్లో కాస్త పాజిటివిటీ పంచాలనే ఉద్దేశంతో ఇదంతా రాస్తున్నట్టుగా చెప్పుకొచ్చాడు. నిహారిక మాజీ భర్త చైతన్య జొన్నలగడ్డ నెట్టింట్లో అంత యాక్టివ్‌గా ఉండడన్న సంగతి తెలిసిందే. నిహారిక, చైతన్యల విడాకుల తరువాత ఇద్దరూ ఎవరి ప్రపంచంలో వారు బతికేస్తున్నారు. నిహారిక అయితే సినిమాలు నిర్మిస్తూ, నటిస్తూ ఫుల్ బిజీగా మారింది. చైతన్య మాత్రం నెట్టింట్లో అంత యాక్టివ్‌గా ఉండేవాడు కాదు. కానీ ఇప్పుడు వరుసగా పోస్టులు చేస్తున్నాడు. ఆ మధ్య నిఖిల్ నిహారిక ఇంటర్వ్యూ మీద కౌంటర్లు వేశాడు. అలా చాలా రోజులకు నోరు విప్పి చైతన్య అలా కామెంట్లు చేయడంతో ఎక్కువగా చర్చలు జరిగాయి. తాజాగా చైతన్య తనకు నచ్చిన, మెచ్చిన సూక్తులను చెబుతున్నాడు. నిశ్శబ్దం అంటూ ఆయన చెప్పిన పొయెట్రీ, సూక్తులు నెట్టింట్లో బాగానే వైరల్ అయ్యాయి. అయితే తాజాగా ఆత్మ గురించి ఓ పాజిటివ్ పొయెట్రీని చెప్పుకొచ్చాడు. ప్రకృతి, ఆత్మ, దైవం అంటూ ఇలా చైతన్య తనకు నచ్చినట్టుగా, మినిమం డిగ్రీ స్థాయి అనేట్టుగా కవిత్వం రాసుకొచ్చాడు. అయితే ఇదంతా కూడా ఇన్ స్టాగ్రాంలో కాస్త పాజిటివిటీని స్ప్రెడ్ చేయాలనే ఉద్దేశంతో చేస్తున్న ప్రయత్నమని అన్నాడు. చాలా రోజుల తరువాత ఇలా మళ్లీ రాస్తున్నాను.. ఇన్ స్టా కమ్యూనిటీకి నా వల్ల అయినంతలో ఇలా చిన్నగా అయినా తిరిగి ఇవ్వాలనే, పాజిటివిటీ పెంచాలనే ప్రయత్నం చేస్తున్నా అంటూ చైతన్య చెప్పుకొచ్చాడు. చైతన్య ఇప్పుడు సింగిల్‌గానే ఉండేందుకు నిర్ణయించుకున్నట్టుగా కనిపిస్తోంది. మరో వైపు నిహారిక ఏమో రెండో పెళ్లి మీద ఇంట్రెస్ట్ చూపిస్తున్నట్టుగా అనిపిస్తోంది. మరి చైతన్య ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు? ఇతగాడు కూడా రెండో పెళ్లికి సిద్ధం అవుతాడా? అన్నది చూడాలి.

# రజాకార్ దర్శకుడికి అసిస్టెంట్ నాని..

ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న దర్శకుడు యాటా సత్యనారాయణ.. 'రజాకార్' సినిమాతో ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యారు. దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు దగ్గర శిష్యరికం చేసిన యాటా.. చాలా సూపర్ హిట్ సీరియల్స్‌ని రూపొందించారు. 'రజాకార్' సినిమా చూసిన తరువాత చాలామంది నోట నుంచి వచ్చే మాట ఏంటంటే.. ఆ దర్శకుడు ఎవరబ్బా అని. అణగతొక్కబడ్డ చరిత్రలోని వాస్తవాలను వెలికి తీశారో.. లేదంటే



వాస్తవాలను వక్రీకరించా రో.. రజాకార్ చిత్రంపై భిన్నాభిప్రాయాలున్నాయి కానీ.. ఇది మత చరిత్ర కాదు గత చరిత్ర అనుకుంటే మాత్రం రజాకార్ చిత్రం ఖచ్చితంగా గొప్ప చిత్రమే అవుతుంది. మత ఉగ్రవాదంలో పరమతాలపై విషం చిమ్మే వాళ్ల అభిప్రాయాలను పక్కనపెడితే.. ఒక దర్శకుడిగా కథను ఎంత వరకూ న్యాయం చేయొచ్చో చేశాడు దర్శకుడు యాటా సత్యనారాయణ రజాకార్ సినిమా నిర్మాత బీజేపీ నాయకుడు.. ఈ సినిమా ప్రమోషన్స్‌ని కాషాయ పువ్వు పార్టీ వాళ్లు భుజాన వేసుకోవడంతో ఇది ఒక వర్గం వారికే.. ఒక మతానికి చెందినదే అన్న సంకేతాలు జనంలోకి వెళ్లిపోవడమే ఈ సినిమాకి ప్రధాన సమస్యగా మారింది. అసలు కాషాయ పార్టీ ప్రభావం లేకపోతే.. 'రజాకార్'.. మరో 'బలగం' అయ్యేదన్నా సందేహం లేదు. ఎందుకంటే కంటెంట్ ఉన్న సినిమాకి అడ్డుకట్ట వేయడం అంత ఈజీ కాదు. ఎప్పుడైతే ఈ సినిమాపై బీజేపీ మత ప్రభావం పడిందో.. మిగతా వర్గాలు దూరం అయిపోతున్నారు. ఆ మతం మచ్చే.. ఓ మంచి సినిమాని ప్రేక్షకుడికి దూరం చేస్తుంది. మతపరమైన విమర్శల్ని పక్కనపెడితే.. 'రజాకార్' సినిమాతో తెలంగాణ రక్త చరిత్రను గుర్తు చేశారు దర్శకుడు. తన దర్శకత్వ ప్రతిభతో.. కనుమరుగౌతున్న చరిత్రను కళ్లకి కట్టారు. దీంతో ఈ సినిమా చూసిన చాలామంది దర్శకుడి గురించే మాట్లాడుకుంటున్నారు. కాగా.. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న యాట సత్యనారాయణ దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు శిష్యుడు. కో డైరెక్టర్‌గా ఆయన దగ్గర శిష్యరికం చేసిన యాటా సత్యనారాయణ అనేక హిట్ సీరియల్స్‌కి దర్శకత్వం వహించారు. మనోయజ్ఞం, త్రిశూలం, స్వర్ణఖడ్గం వంటి సీరియల్స్‌కి డైరెక్ట్ చేశారు. ఇప్పుడు దేశం గర్వించదగ్గ దర్శకుడిగా పేరొందిన దర్శకధీరుడు రాజమౌళి.. ఈయనతో పాటే పనిచేశారు.

నితిన్ హీరోగా నటించిన 'అల్లరి బుల్లోడు' సినిమాకి యాటా సత్యనారాయణ కో డైరెక్టర్ కాగా.. ఇప్పటి స్టార్ హీరో నాని.. యాటాకి అప్పట్లో అసిస్టెంట్‌గా ఉండేవారు. అయితే నాని హీరో అయిన తరువాత అతనికి సీనియర్ అయిన యాటా సత్యనారాయణతో మాట్లాడటం మానేశారు. నాని 'అష్టాచెమ్మా' సినిమాతో హీరోగా లాంచ్ అయినప్పుడు కూడా.. తనతో చిన్న మాట కూడా చెప్పలేదని.. పేపర్ లో చూసి ఫోన్ చేస్తే మాట్లాడారని.. అయితే హీరో అయిన తరువాత నాని మాట్లాడటమే మానేశారని చెప్పి వాపోయారు యాటా. నాని స్టార్ హీరో అయ్యారు.. నిర్మాతగా సినిమాలు తీస్తున్నారు. బాపు గారి కో డైరెక్టర్ శ్రీనివాస్ గారిని గాడ్ ఫాదర్‌లా భావించేవారు నాని.. ఆయనకు కూడా సినిమా ఛాన్స్ ఇవ్వలేదు నాని. దీన్ని బట్టి చూస్తే నాని మైండ్‌లో ఏదో ఉండి ఉంటుంది. లేకపోతే గాడ్ ఫాదర్ అనుకున్నవారికైనా సినిమా ఛాన్స్ ఇచ్చి ఉండేవాడు కదా. ఒకవేళ తనతో సినిమా చేస్తే.. గతంలో మాదిరిగా సార్ అనో.. లేదంటే యాటా గారూ అని పిలవాల్సి వస్తుందనో ఏమో కానీ.. తన ఫోన్‌కి నాని స్పందించడం మానేశారని చెప్పి.. హీరో కాక ముందు నాని ఉన్నారు.. హీరో అయిన తరువాత నాని ఎలా మారిపోయారో తన మాటల్లో వివరించి.. అప్పట్లో హాట్ టాపిక్ అయ్యారు 'రజాకార్' చిత్ర దర్శకుడు యాటా సత్యనారాయణ.



# ఆ రోజే సర్‌ప్రైజ్

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిన సంగతి తెలిసిందే. ఇలాంటి వేళ పవన్ కళ్యాణ్ కొత్త సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. మరి దీని సంగతేంటో ఓ లుక్కేద్దాం. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చేతిలో ప్రస్తుతం ఓజీ, హరిహర వీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్ ఇలా మూడు ప్రాజెక్టులు ఉన్నాయి. అయితే ఇందులో ఓజీ సినిమా షూటింగ్ దాదాపు పూర్తి అయినట్లే. ఇక దీని రిలీజ్ డేట్ కూడా ప్రకటించేశారు. అయితే మిగిలిన రెండు ప్రాజెక్టులపై ఎలాంటి అప్‌డేట్‌లు లేవు. పైగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు ఉండటంతో వీటి నుంచి అప్‌డేట్స్ కూడా ఫ్యాన్స్ ఊహించడం లేదు. సరిగ్గా ఇలాంటి వేళ ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ టీమ్ ఫ్యాన్స్‌కి ఓ సర్‌ప్రైజ్ ఇచ్చింది. దీంతో అటకెక్కిన ఉస్తాద్ కాస్తా నేషనల్ వైడ్ ట్రెండింగ్‌లోకి వచ్చేసింది.

టీజర్ డేట్ ఫిక్స్!... హరీష్ శంకర్ దర్శకత్వంలో రాబోతున్న ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్ వచ్చింది. "ఎక్స్‌పెక్ట్ ది అన్? ఎక్స్‌పెక్టెడ్" అంటూ మార్చి 19 డేట్‌తో ఓ పోస్ట్ పెట్టింది ఈ మూవీ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్. ఇక ఈ పోస్టులో పవన్ కళ్యాణ్ డబ్బింగ్ సెషన్‌లో పాల్గొన్న ఫొటోలు కనిపించాయి. అంటే మార్చి 19న ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నారని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. అందుకే పవన్ డబ్బింగ్ చెబుతున్న ఫొటోలను పోస్ట్ చేశారంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక ఈ ట్వీట్‌ను "లెట్స్ డూ ఇట్ ఎగైన్" అంటూ డైరెక్టర్ హరీష్ శంకర్ రీట్వీట్ చేశారు. మొత్తానికి ఒక్క అప్‌డేట్‌తో ఉస్తాద్ భగత్ సింగ్ హ్యాష్ ట్యాగ్ ట్విట్టర్‌లో తెగ ట్రెండ్ అవుతుంది. ఇక ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వస్తున్న ఈ ప్రాజెక్టుకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

తేరి రీమేక్..... ఉస్తాద్ భగత్ సింగ్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పుడు దీనిపై చాలా అంచనాలు ఏర్పడ్డాయి. కానీ ఇది తమిళ హీరో విజయ్ నటించిన తేరి మూవీకి రీమేక్ అంటూ సోషల్ మీడియాలో రావడంతో పవన్ ఫ్యాన్స్ బాగా హర్ట్ అయ్యారు. ఇక అన్నీ రీమేక్ సినిమాలే వస్తే ఎలా అంటూ డైరెక్టర్ హరీష్ శంకర్‌పై ఫైర్ అయ్యారు. ఈ రీమేక్ సినిమాలు చేయొద్దంటూ పవన్‌కి సలహాలు కూడా ఇచ్చారు. కానీ తేరి రీమేక్ అయినప్పటికీ కథనంలో చాలా మార్పులు చేసి ఉస్తాద్‌ను తీసుకువస్తున్నట్లుగా చెప్పడంతో ఫ్యాన్స్ కాస్త శాంతించారు.



# స్క్రిప్టులు దొంగతనం చేయగలరేమో గానీ లాక్కోలేరు!..

పూనమ్ కౌర్ నెట్టింట్లో ఎప్పుడూ ఏదో ఒక కాంట్రవర్సీకి దారి తీసేలా పోస్టులు వేస్తుంటుంది. తాజాగా దాసరి నారాయణ రావు గురించి చెబుతూ, ఆయన మంచితనం గురించి చెబుతూ.. ఇండస్ట్రీకి ఒక్కరే గురువు అని చెప్పుకొచ్చింది. స్క్రిప్టులు దొంగిలించగలేంమో గానీ గురు అనే పదాన్ని, స్థానాన్ని దొంగిలించలేరు అని కౌంటర్లు వేసింది. పూనమ్ కౌర్ ఎప్పుడూ ఏదో ఒక కాంట్రవర్సీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంటుంది. నెట్టింట్లో ఆమె వేసే పోస్టులు ఎప్పుడూ చర్చలకు దారి తీస్తుంటుంది. ఆమె ఎప్పుడూ నర్మగర్భంగా ట్వీట్లు వేస్తుంటుంది. కానీ మొదటి సారి త్రివిక్రమ్ పేరు పెట్టి ట్వీట్ వేసింది. యూజ్ లెస్ ఫెల్లో అంటూ త్రివిక్రమ్ పేరు పెట్టి ట్వీట్ వేయడం సంచలనంగా మారింది. అంతే కాకుండా పూనమ్ కౌర్ ఈ మధ్య జల్సా వివాదంపై కూడా స్పందించింది. జల్సాలో తనకు ఆఫర్ ఇవ్వకపోవడం వల్లే ఇలా చేస్తున్నానంటూ రూమర్లను క్రియేట్ చేశారని, కానీ అవేవీ నిజం కాదని పూనమ్ కౌర్ ట్వీట్ వేసింది. పూనమ్ కౌర్ గతంలోనే దాసరి నారాయణ రావు గురించి ట్వీట్ వేసింది. ఆయనే ఇండస్ట్రీ పెద్దగా, గురువుగా ఉండేందుకు అన్ని విధాల అర్హులని, ఆయన అందరి సమస్యలు వినేవారని, ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించేవారని దాసరి గురించి ఎంతో గొప్పగా చెబుతూ ఉండేది. తాజాగా మళ్లీ దాసరి నారాయణ రావు గురించి ట్వీట్ వేసింది. దాసరిని గురు అని సంబోధిస్తూ.. మరో దర్శకుడిపై కౌంటర్లు వేసినట్టుగా ఆ ట్వీట్ ఉంది. ఆమె తాజాగా వేసిన ట్వీట్‌లో ఇలా ఉంది.. 'ఈ విషయం నేను ఇది వరకు ఎన్నో సార్లు చెప్పాను.. ఇప్పుడూ చెబుతున్నాను. ఇండస్ట్రీలో గురు అనే పదానికి, ఆ స్థానానికి అర్హులైన వారు ఒక్కరే.. వారే దాసరి నారాయ ణరావుగారు.. ఆయన అందరినీ గౌరవించే వారు.. ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించేవారు.. మిగతా వాళ్లు స్క్రిప్టులను హైజాక్ చేయగలరేమో గానీ గురు అనే పదాన్ని, స్థానాన్ని హైజాక్ చేయలేరు' అని కౌంటర్లు వేసింది.

# పడిపడి నవ్వుకున్న థమన్

స్టార్ మా ఛానల్‌లో ప్రసారం అవుతున్న సూపర్ సింగర్ షోకి నేటితో శుభం కార్డు పడనుంది. గ్రాండ్ ఫినాలేకి సంబంధించిన లేటెస్ట్ ప్రోమో తెగ వైరల్ అవుతోంది. ఇందులో అనంత శ్రీరామ్ డ్యాన్స్ హైలెట్‌గా ఉంది. 'గుంటూరు కారం' సినిమాలో 'కుర్చీ మడతపెట్టి' సాంగ్ ఎంత హిట్ అయిందో తెలిసిందే. సినిమా ఫలితం సంగతి పక్కనపెడితే ఈ సాంగ్‌లో శ్రీలీల-మహేష్ బాబు వేసిన స్టెప్పులు మాత్రం అదిరిపోయాయి. కేవలం ఈ సాంగ్ కోసమే సినిమాకి వెళ్లిన ఫ్యాన్స్ కూడా ఉన్నారు. ఇక యూట్యూబ్‌లో అయితే కుర్చీ మడతపెట్టి వీడియో సాంగ్‌కి 122 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. ఇక సోషల్ మీడియా సంగతి చెప్పక్కర్లేదు. ఎక్కడ చూసినా ఈ పాట రీల్సే దర్శనమిచ్చాయి. సీరియల్ సెలబ్రెటీల నుంచి స్ట్రీట్ సెలబ్రెటీల వరకూ అందరూ కుర్చీ మడతపెట్టి మరీ స్టెప్పులు ఇరగదీశారు. ఇక తాజాగా లిరిసిస్ట్ అనంత శ్రీరామ్ కూడా కుర్చీ మడతపెట్టారు. దీనికి సూపర్ సింగర్ షో వేదికగా నిలిచింది. అనంత శ్రీరామ్ డ్యాన్స్ గురించి దాదాపు బుల్లితెర ఆడియన్స్ అందరికీ ఓ ఐడియా ఉంది. ఎందుకంటే గతంలో సరిగమప షోలో యాంకర్ ప్రదీప్‌తో కలిసి అప్పుడప్పుడూ అనంత శ్రీరామ్ స్టెప్పులేశారు. పూనకం వచ్చినట్లుగా ఊగిపోయి ఆయన వేసే స్టెప్పులు చూసి ఆడియన్స్ కూడా అవాక్కయ్యారు. ఇక తాజాగా సూపర్ సింగర్ గ్రాండ్ ఫినాలే కోసం ఓ డజను కుర్చీలు పట్టుకొని స్టేజ్ మీదకి వచ్చేశారు అనంత శ్రీరామ్. ఇక చేతిలో ఓ కుర్చీ పట్టుకొని ఆయన డ్యాన్స్‌తో మడతపెట్టేశారు. ఇక ఇది చూసి అక్కడున్న ఆడియన్స్, జడ్జీలు ఫుల్ విజిల్స్, క్లాప్స్‌తో తెగ ఎంకరేజ్ చేసేశారు. అయితే అన్నింటికంటే హైలెట్ ఏంటంటే ఈ సాంగ్‌ను కంపోజ్ చేసిన థమన్ ముందే అనంత శ్రీరామ్ ఈ పెర్ఫామెన్స్ ఇచ్చారు. ఇక తన పాటకి ఇంత దారుణంగా కుర్చీని మడతపెడతారని థమన్ అసలు ఊహించలేదు. దీంతో నవ్వాలో ఏడ్వాలో కూడా తెలీకుండా అదో రకమైన ఎక్స్‌ప్రెషన్‌తో థమన్ తెగ ఎంజాయ్ చేశారు.

# ఫార్మా విలేజ్‌లు ఎప్పుడు.....?



హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్నా ఫార్మా విలేజ్‌ల ఏర్పాటుపై అడుగు కూడా ముందుకు పడలేదు. తొలుత మూడు జిల్లాల్లో ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించి నెల గడుస్తున్నా ఎటువంటి పురోగతి లేదు. ఫార్మా పరిశ్రమలు ఒకేచోట కేంద్రీకృతం కాకుండా రాష్ట్రంలోని నలువైపులా పెడతామని ప్రభుత్వం ప్రకటించింది కానీ, ఇంతవరకు ఎలాంటి ప్రతిపాదన రూపొందించ లేదు. దీంతో పరిశ్రమ ఏర్పాటుపై పెట్టుబడిదారులు సందిగ్ధంలో పడ్డారు. రాష్ట్రంలో గత కేసీఆర్ సర్కారు చేపట్టిన ఫార్మాసిటీని రద్దుచేస్తామని కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది.కానీ, సరైన ప్రణాళికలు లేక ప్రభుత్వ ఆలోచనలు ముందుకు సాగడంలేదు. సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడితో పది ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ ఇటీవల బయోఏషియా సదస్సులో ప్రకటించారు. తొలుత వికారాబాద్, మెదక్, నల్లగొండలో వీటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఒక్కో విలేజ్ 1,000 నుంచి రెండు వేల ఎకరాల్లో నెలకొల్పనున్నట్లు పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. ఫార్మా పరిశ్రమలు ఒకేచోట పెడితే ఆ ప్రాంతమంతా కాలుష్యమవుతుందని, కాలుష్యానికి తావులేని విధంగా రాష్ట్రం నలుదిక్కులా ఫార్మా విలేజ్‌లు ఏర్పాటుచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో ఫార్మా విలేజ్‌ను 1000 నుంచి 2000 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినప్పటికీ జిల్లాల్లో ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూములు ఒకేచోట అందుబాటులో లేవని అధికారవర్గాలు చెప్తున్నాయి. ఒకవేళ రైతుల నుంచి భూములను సేకరించాల్సివస్తే.. అది సరికొత్త తలనొప్పులకు దారితీస్తుందని పేర్కొంటున్నాయి. మరోవైపు, ఇప్పటికే జీడిమెట్ల, బాలానగర్, శామీర్‌పేట్ తదితర ప్రాంతాల్లో ఫార్మా పరిశ్రమలు కొలువుదీరాయి. జీనోమ్ వ్యాలీలో అనేక ఆర్‌అండ్‌డీ కంపెనీలు ఏర్పాటయ్యాయి. ఆయా ప్రాంతాల్లో ఫార్మా పరిశ్రమలకు అవసరమైన ఎకోసిస్టం అభివృద్ధి చెందింది. ఇప్పుడు తాజాగా ప్రభుత్వం నగరానికి దూరప్రాంతంలో వేర్వేరు చోట్ల ఫార్మా విలేజ్‌లను ప్రతిపాదించడం పట్ల పరిశ్రమవర్గాలు పెదవి విరుస్తున్నాయి.

## మానవాళి మనుగడపై ఏఐ ప్రభావం...! ఎలన్ మస్క్ కీలక వ్యాఖ్యలు




ఏఐ మానవాళికి ముప్పుగా పరిణమిస్తుందనే ఆందోళనలపై టెస్లా చీఫ్, ఎక్స్ బాస్ ఎలన్ మస్క్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన గ్రేట్ ఏఐ డిబేట్ వేదికగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ముప్పుల గురించి మస్క్ మాట్లాడారు. ఏఐతో మానవాళికి ప్రమాదకర ముప్పు పొంచిఉండే అవకాశం 10 నుంచి 20 శాతం వరకూ ఉందని అన్నారు. కానీ ఏఐతో ముప్పు కంటే అది అందించే ప్రయోజనాలు విలువైనవని మస్క్ ఇప్పటికీ భావిస్తున్నారు. ఏఐతో మానవాళి అంతమవుతుందనేందుకు కొన్ని అవకాశాలు ఉన్నాయనేది తన ఆలోచనని, ఏఐతో మనుషులకు 10 నుంచి 20 శాతం వరకూ ముప్పు ఉంటుందని జెఫ్ హింటన్ అంచనాతో తాను ఏకీభవిస్తానని మస్క్ చెప్పుకొచ్చారు. అయితే ఏఐతో అందివచ్చే సానుకూల అంశాలతో ప్రతికూల ప్రభావాలను అధిగమించవచ్చని అన్నారు. ఏఐ మానవాళికి విఘాతం కలిగిస్తుందని గత ఏడాది నవంబర్‌లో మస్క్ చెప్పుకొచ్చారు. ఏఐ నియంత్రణకు నిబంధనలు అవసరమని నొక్కిచెప్పిన మస్క్ ఏఐని మెరుగుపరుస్తూ ఓపెన్‌ఏఐకి దీటుగా సొంతంగా %ఇూ×% పేరుతో కంపెనీ ఏర్పాటు చేశారు. ఇక గ్రేట్ ఏఐ డిబేట్‌లో మస్క్ మాట్లాడుతూ 2030 నాటికి ఏఐ మనుషుల కంటే తెలివిమీరుతుందని, ఇది తీసుకువచ్చే ప్రతికూల ప్రభావాల పట్ల మనం అప్రమత్తంగా ఉండాలని మస్క్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ ఎదుగుదల అనేది మనం పిల్లలను పెంచడం వంటిదని, సూపర్ జీనియస్‌గా, దేవుడి తరహా ఇంటెలిజెన్స్ కిడ్‌ను పెంచడం..ఇదంతా పిల్లలను మీరు ఎలా ఎదిగేలా చేస్తారనే దానిపై ఆధారపడిఉంటుందని మస్క్ చెప్పారు.

## ఈ ఖాతాలకు మళ్లీ కేవైసీ చేయాల్సిన అవసరం లేదు.. గడువు ముగిసినా ఉపశమనం





మ్యూచువల్ ఫండ్ కేవైసీ గడువు మార్చి 31తో ముగిసింది. అయితే దాని ప్రస్తుత పెట్టుబడిదారులకు కొంత ఉపశమనం లభించింది. దీని కింద పెట్టుబడిదారులు తమ ప్రస్తుత మ్యూచువల్ ఫండ్ ఖాతా కోసం మళ్లీ కేవైసీ చేయించుకోవాల్సిన అవసరం లేదు. అటువంటి పెట్టుబడిదారులు, ఇతర పథకాలలో పెట్టుబడిని కొనసాగించవచ్చు. మ్యూచువల్ ఫండ్ కేవైసీ గడువు మార్చి 31తో ముగిసింది. అయితే దాని ప్రస్తుత పెట్టుబడిదారులకు కొంత ఉపశమనం లభించింది. దీని కింద పెట్టుబడిదారులు తమ ప్రస్తుత మ్యూచువల్ ఫండ్ ఖాతా కోసం మళ్లీ కేవైసీ చేయించుకోవాల్సిన అవసరం లేదు. అటువంటి పెట్టుబడిదారులు, ఇతర పథకాలలో పెట్టుబడిని కొనసాగించవచ్చు. మార్చి 31 లోపు మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులందరికీ కొత్త కేవైసీ తప్పనిసరి అని, కేవైసీ చేయడంలో విఫలమైతే ఖాతా డీయాక్టివేట్ చేయబడుతుందని తెలిపింది. దీని తరువాత, ఇటీవలే కేవైసీ రిజిస్ట్రేషన్ ఏజెన్సీ కొత్త నవామాచారాన్ని విడుదల చేసింది. పెట్టుబడిదారులందరూ వారి కేవైసీ రికార్డులను అప్‌డేట్ చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది. కొత్తగా మ్యూచువల్ ఫండ్స్ ప్రారంభించిన వారికి మాత్రమే ఇది వర్తిస్తుంది.

## యూఏఈలో ఫోన్ పే సేవలు.. క్యూఆర్ కోడ్ సాయంతో లావాదేవీలు...




యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యూపీఐ) లావాదేవీలు అందుబాటులోకి వచ్చాయి. ఆ దేశంలో మన భారతీయులు తమ ఫోన్ పే మొబైల్ యాప్ ద్వారా యూపీఐ చెల్లింపులు చేయొచ్చని ఫోన్ పే కంపెనీ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. మన దేశంలో బ్యాంకింగ్ రంగం డిజిటల్ బాటలో శరవేగంగా ప్రయాణిస్తోంది. అన్ని రాష్ట్రాల్లోనూ యూపీఐ ఆధారిత సేవలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పేల వంటి ప్లాట్ ఫారంలలో క్యూఆర్ కోడ్ ఆధారిత యూపీఐ సేవలు విరివిగా వినియోగిస్తున్నారు. మన దేశంలో ఏ మూలకు వెళ్లినా యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు ఇది ఇతర దేశాలలో కూడా అందుబాటులోకి వస్తున్నాయి. క్రమంగా మన సమీపంలోని దేశాలకు విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యూపీఐ) లావాదేవీలు అందుబాటులోకి వచ్చాయి. ఆ దేశంలో మన భారతీయులు తమ ఫోన్ పే మొబైల్ యాప్ ద్వారా యూపీఐ చెల్లింపులు చేయొచ్చని ఫోన్ పే కంపెనీ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. యూపీఐ చెల్లింపుల విషయానికి వస్తే ఫోన్ పేతో పాటు పేటీఎం, గూగుల్ పే, వాట్సాప్, పేజాప్ వంటి యాప్ లు అందుబాటులో ఉన్నాయి. అయితే ఫోన్ చేసిన ఈ ప్రకటన ద్వారా మిగిలిన ప్రత్యర్థులకు గట్టి సంకేతాలిచ్చినట్లు అయ్యింది. ఫోన్ పే వినియోగదారులు వారి మొబైల్ నంబర్‌తో సైన్ ఇన్ చేస్తే సరిపోతుంది, ఇది నేరుగా వారి బ్యాంక్ ఖాతాకు లింక్ అవుతుంది. ఆ తర్వాత వినియోగదారులు నాలుగు-అంకెల యూపీఐ పిన్ ను సెటప్ చేసుకొని ఎంచక్కా లావాదేవీలు జరుపుకోవచ్చు. ఫోన్‌పే యాప్‌ని ఉపయోగించి తన నియో పే టెర్మినల్స్‌లో క్యూర్ కోడ్‌ని ఉపయోగించి త్వరగా చెల్లింపు చేసుకోవచ్చు. ఇందుకోసం యూఏఈలో ఫోన్ పే మ్యాష్ రెక్ తో కలిసి పని చేస్తోంది.

## భారత్‌ను బలోపేతం చేయాలి : ముకేశ్ అంబానీ



ముంబై, : బలమైన, వృద్ధిదాయక భారత నిర్మాణానికి కృషి చేయాల్సిన బాధ్యత వ్యాపార, పారిశ్రామిక రంగాలపై ఉన్నదని దేశంలోనే శ్రీమంతుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్‌ఐఎల్) అధినేత ముకేశ్ అంబానీ అన్నారు. రత్నాలు, ఆభరణాల ఎగుమతుల ప్రోత్సాహక మండలి (జీజేఈపీసీ) శనివారం ఇక్కడ నిర్వహించిన ఓ కార్యక్రమానికి ముకేశ్ హాజరయ్యారు. బలమైన, వృద్ధిదాయక భారత నిర్మాణానికి కృషి చేయాల్సిన బాధ్యత వ్యాపార, పారిశ్రామిక రంగాలపై ఉన్నదని దేశంలోనే శ్రీమంతుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్‌ఐఎల్) అధినేత ముకేశ్ అంబానీ అన్నారు. రత్నాలు, ఆభరణాల ఎగుమతుల ప్రోత్సాహక మండలి (జీజేఈపీసీ) శనివారం ఇక్కడ నిర్వహించిన ఓ కార్యక్రమానికి ముకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వచ్చే కొన్ని దశాబ్దాల్లో భారతీయ ఎగుమతులు 100 బిలియన్ డాలర్ల స్థాయిని తాకగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 'వ్యాపార రంగంలో ఉన్న మనందరిపై మరింత బలమైన, వృద్ధిదాయక భారత్‌ను నిర్మించే బాధ్యత ఉన్నది. అంతా కలిసి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన వికసిత భారత్ కలను సాకారం చేద్దాం' అని అన్నారు. అన్ని రంగాల్లో ఈ దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. కాగా, గడిచిన కొన్ని దశాబ్దాలుగా రాణిస్తున్న దేశీయ రత్నాలు, వజ్రాల పరిశ్రమకు బలమైన, వృద్ధిదాయక భారత నిర్మాణానికి కృషి చేయాల్సిన బాధ్యత వ్యాపార, పారిశ్రామిక రంగాలపై ఉన్నదని దేశంలోనే శ్రీమంతుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్‌ఐఎల్) అధినేత ముకేశ్ అంబానీ అన్నారు.ముకేశ్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## పోస్టాఫీసుల్లోనే కాదు బ్యాంకుల్లోనూ ఆర్‌డీలకు అవకాశం.. అధిక వడ్డీ.. అత్యధిక భద్రత...




దాదాపు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు ఆర్‌డీ ఖాతా సౌకర్యాన్ని అందిస్తున్నాయి. 2024 లెక్కల ప్రకారం వడ్డీ రేటు 2.50 శాతం నుంచి 8.50 మధ్య ఉంటుంది. సీనియర్ సిటిజన్ల ఒక శాతం అదనంగా వడ్డీని అందిస్తారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ,హెచ్ డీఎఫ్ సీ, యాక్సిస్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పీఎన్ బీ,కెనరా, ఐడీబీఐ, ఎస్ బ్యాంకుల్లో ఈ సౌకర్యం ఉంది. డబ్బులు పొదుపు చేయాలంటే మనకు మొదటి గుర్తుకు వచ్చేవి బ్యాంకులు. వాటిలో ఏ పథకాలకు ఎంత వడ్డీరేటు ఉంటుందో తెలుసుకుంటాం. వడ్డీ ఎక్కువగా రావడంతో పాటు నమ్మకమైన బ్యాంకులో డబ్బులను ఫిక్స్ డ్ డిపాజిట్లు చేస్తాం. ఇది అందరికీ తెలిసిందే. అయితే బ్యాంకుల్లో కూడా రికరింగ్ డిపాజిట్లు చేసుకునే వీలుంది. వాటిపై కూడా వివిధ రకాల వడ్డీ రేట్లు కూడా ఉ ంటాయి. సాధారణంగా రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ)లను పోస్టాఫీసు పథకాలుగా భావిస్తాం. అయితే దాదాపు అన్నిప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు కూడా తమ సొంత ఆర్ డీలను కలిగి ఉన్నాయి. వీటిపై వడ్డీని 2.50 శాతం నుంచి 8.50 వరకూ అందజేస్తున్నాయి. సీనియర్ సిటిజన్లకు ఆర్‌డీలపై ఒకశాతం అదనపు వడ్డీని కూడా ఇస్తున్నాయి. రికరింగ్ డిపాజిట్ అనేది బ్యాంకుల వద్ద కూడా అందుబాటులో ఉండే ఒక పోస్టాఫీసు పథకం. దీనిని పోస్టాఫీసు ఆర్‌డీ అని కూడా పిలుస్తారు. ఇది త్రైమాసికానికి కలిపి 6.7 శాతం వార్షిక వడ్డీ రేటు రూపంలో హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. ఒకరు ఒకటి లేదా ఉమ్మడి ఖాతాను కలిగి ఉండవచ్చు. ఆర్‌డీకి కాలపరిమితి ఐదేళ్లు ఉంటుంది. దాన్ని మరో ఐదు సంవత్సరాలకు పొడిగించవచ్చు. కనీస నెలవారీ డిపాజిట్ రూ. 100 చేయాలి. గరిష్ట పరిమితి లేదు. ముందస్తు చెల్లింపులు కూడా చేయవచ్చు. ఖాతా తెరిచిన తేదీ నుంచి మూడేళ్ల తర్వాత ముందస్తుగా మూసివేయవచ్చు. దాదాపు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు ఆర్‌డీ ఖాతా సౌకర్యాన్ని అందిస్తున్నాయి. 2024 లెక్కల ప్రకారం వడ్డీ రేటు 2.50 శాతం నుంచి 8.50 మధ్య ఉంటుంది. సీనియర్ సిటిజన్ల ఒక శాతం అదనంగా వడ్డీని అందిస్తారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ,హెచ్ డీఎఫ్ సీ, యాక్సిస్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పీఎన్ బీ,కెనరా, ఐడీబీఐ, ఎస్ బ్యాంకుల్లో ఈ సౌకర్యం ఉంది. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్ బీఐ లో నెలకు కనీసం రూ. 100 డిపాజిట్‌తో ఆర్ డీ సౌకర్యం ఉంది. డిపాజిట్ కనిష్ట వ్యవధి 12 నెలలు. గరిష్ట వ్యవధి పదేళ్ల వరకూ ఉంటుంది. సాధారణ పౌరులకు రూ.2 కోట్ల లోపు డిపాజిట్లపై 6.50 శాతం నుంచి 7 శాతం వార్షిక వడ్డీ రేడ్డీని అందిస్తుంది. సీనియర్ సిటిజన్లు అదనంగా 0.50 శాతం నుంచి 0.80 శాతం వడ్డీ ని పొందవచ్చు. ఈ బ్యాంకులో స్వల్ప, మధ్యస్థ, దీర్ఘకాలిక ఆర్ డీలపై వేర్వేరు వడ్డీ రేట్లు అమలవుతున్నాయి. ఒక ఏడాది కాలపరిమితి ఉన్న ఆర్ డీలను స్వల్పకాలిక డిపాజిట్లుగా గుర్తించింది. వీటి కింద 4.75 శాతం నుంచి 6.70 శాతం వరకు వడ్డీ ఇస్తుంది. ఒకటి నుంచి మూడేళ్ల లోపు మధ్యస్థ ఆర్ డీలకు 6.70 శాతం నుంచి 7.20 శాతం మధ్య, మూడేళ్ల నుంచి ఐదేళ్ల లోపు దీర్ఘకాలిక ఆర్ డీలకు ఏడాదికి 7 శాతం, ఐదేళ్లకు పైబడి, పదేళ్ల వరకూ ఉన్న ఆర్ డీలపై 6.90 శాతం వడ్డీని అందజేస్తుంది. సీనియర్ సిటిజన్లకు 5.25 నుంచి 7.75 శాతం మధ్య వడ్డీ లభిస్తుంది. ఈ బ్యాంకు ఆర్ డీలపై అందించే వడ్డీరేట్లు డిపాజిట్ సొమ్ముపై ఆధారపడి ఉంటుంది. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై 3 నుంచి 7.75 శాతం మధ్యలో ఉంటాయి.

### ఫోర్బ్స్ ప్రపంచ కుబేరుల జాబితాలో 200 మంది భారతీయులు..

# టాప్-10లో ముఖేష్ అంబానీ..!




న్యూఢిల్లీ: ఫోర్బ్స్ ప్రపంచ కుబేరుల జాబితా విడుదలైంది. దేశంలో ఫోర్బ్స్ జాబితాలో 200 మంది భారతీయులకు చోటు దక్కింది. గతేడాది ఈ సంఖ్య 169 మంది భారతీయుల పేర్లున్న విషయం తెలిసిందే. నివేదిక ప్రకారం.. భారత బిలియనీర్ల మొత్తం సంపద 954 బిలియన్ డాలర్లకు చేరింది. గత ఏడాది 675 బిలియన్ డాలర్లుగా ఉండగా.. దాదాపు 41 శాతం పెరిగింది. దేశంలోని అగ్ర బిలియనీర్లుగా నిలిచిన వ్యక్తుల సంపదలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ 116 బిలియన్ డాలర్ల నికర సంపదతో జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు.

84 బిలియన్ డాలర్ల సంపదతో అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ రెండో స్థానంలో నిలిచారు. తర్వాత స్థానంలో 36.9 డాలర్లతో శివ్‌నాడార్ ఉన్నారు. 33.5 బిలియన్ డాలర్లు సావిత్రి జిందాల్ ఉన్నారు. సావిత్రి జిందాల్ భారతదేశంలోనే అత్యంత సంపన్న మహిళ కావడం విశేషం. 26.7 బిలియన్ డాలర్లతో దిలీప్ సంఘ్వీ ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. ప్రపంచ టాప్-10 సంపన్నుల జాబితాలో భారత్ నుంచి ఒక ముఖేష్ అంబానీ మాత్రమే ఉన్నారు. ప్రపంచంలో తొమ్మిదవ అత్యంత సంపన్నుడిగా అంబానీ నిలిచారు. బెర్నార్డ్ ఆర్నాల్ట్ మొదటి స్థానంలో ఉన్నారు. రెండోస్థానంలో ఎలాన్ మస్క్, మూడో స్థానంలో జెఫ్ బెజోస్ ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో మార్క్ జుకర్‌బర్గ్, లారీ ఎలిసన్, వారెన్ బఫెట్, బిల్ గేట్స్, స్టీవ్ బాల్మెర్, ముఖేష్ అంబానీ, లారీ పేజ్ ఉన్నారు. తాజాగా ప్రపంచ కుబేరుల జాబితాలో కొత్తగా 25 మంది భారతీయులకు చోటు దక్కింది. నరేష్ ట్రెహాన్, రమేశ్ కున్హికన్నన్, రేణుకా జగ్తియాని చోటుదక్కించుకోగా.. జైజు రవీంద్రన్, రోహికా మిస్త్రీ చోటు కోల్పోయారు.

భారతదేశంలోని 10 మంది ధనవంతులు వీరే


ముఖేష్ అంబానీ- నికర విలువ 116 బిలియన్ డాలర్లు
గౌతమ్ అదానీ- నికర విలువ 84 బిలియన్ డాలర్లు
శివ్ నాడార్- నికర విలువ 36.9 బిలియన్ డాలర్లు
సావిత్రి జిందాల్- నికర విలువ 33.5 బిలియన్ డాలర్లు
దిలీప్ షాంఘ్వీ- నికర విలువ 26.7 బిలియన్ డాలర్లు
సైరస్ పూనావాలా %--% నికర విలువ 21.3 బిలియన్ డాలర్లు
కుశాల్ పాల్ సింగ్- నికర విలువ 20.9 బిలియన్ డాలర్లు
కుమార మంగళం బిర్లా %--% నికర విలువ 19.7 బిలియన్లు
రాధాకిషన్ దమానీ- నికర విలువ 17.6 బిలియన్ డాలర్లు
లక్ష్మి మిట్టల్- నికర విలువ 16.4 బిలియన్ డాలర్లు

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 10 మంది మావోలు హతం



రాయపూర్: ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో మంగళవారం భద్రతా దళాల ఎదురుకాల్పులలో 10 మంది నక్సలైట్లు మరణించారు. వీరిలో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. బస్తర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే బీజాపూర్ జిల్లాలో ఏప్రిల్ 19న మొదటి దశలో ఎన్నికలు జరగనున్నాయి. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని లెంద్ర గ్రామ సమీపంలోని అటవీ ప్రాం తంలో మంగళవారం ఉదయం 6 గంటల ప్రాం తంలో కాల్పుల పోరు జరిగింది. నక్సల్స్ కోసం గాలింపు చేపట్టిన భద్రతా సిబ్బంది తమపై కాల్పులకు తెగబడిన నక్సల్స్‌పై ఎదురుకాల్పులు జరిపారని బస్తర్(రేంజ్) ఐజి సుందర్‌రాజ్ తెలిపారు. కాల్పుల పోరు ఆగిన తర్వాత భద్రతా సిబ్బంది గాలింపు జరపగా నలుగురు నక్సలైట్ల మృతదేహాలతోపాటు ఒక తేలికపాటి మిషన్ గన్, బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లు, ఇతర ఆ యుధాలు, మందుగుండు లభించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎన్‌కౌంటర్ జరిగిన ప్ర దేశం వద్ద మరో ఐదు మృతదేహాలు లభించాయని ఆయన చెప్పారు. ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఐజి తెలిపారు. ఈ ఆపరేషన్‌లో జిల్లా రిజర్వ్ గార్డు, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్, దాని ఎలైట్ యూనిట్ కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్(కోబ్రా) పాల్గొన్నాయని ఐజి తెలిపారు. సాధారణంగా ప్రతి ఏడాది వేసవి కాలంలో మార్చి, జూన్ మధ్య నక్సలైట్లు టాక్టికల్ కౌంటర్ అఫెన్సివ్ క్యాంపెయిన్(డిసిఓసి) నిర్వహించి తమ కార్యకలాపాలను ఉధృతం చేస్తారు. ఈ కాలంలోనే బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలపై పెద్ద సంఖ్యలో దాడులు జరిగాయి. మార్చి 27న బీజాపూర్‌లోని బసగూడ ప్రాంతంలో భద్రతా దళాల ఎదురుకాల్పులలో ఆరుగురు నక్సలైట్లు మరణించారని పోలీసులు ఇదివరకు తెలిపారు. తాజా ఘటనతో కలిపి బస్తర్ ప్రాంతంలో ఈ ఏడాది ఇప్పటి వరకు భద్రతా దళాల ఎదురుకాల్పులలో 42 మంది నక్సలైట్లు మరణించారు. బస్తర్ ప్రాంతంలో బీజాపూర్‌తో కలుపుకుని ఏడు జిల్లాలు ఉన్నాయి.


# ముగ్గురు మాజీ ఖైదీలు శ్రీలంకకు పయనం



చెన్నై: సుప్రీంకోర్టు విడుదల చేసిన రెండేళ్ల తర్వాత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో శిక్షలు అనుభవించిన మాజీ ఖైదీలైన ముగ్గురు శ్రీలంక జాతీయులు బుధవారం తమ మాతృభూమికి బయల్దేరారు. రాజీవ్ గాంధీ హత్య కేసుకు సంబంధించి ఈ ముగ్గురు మూడు దశాబ్దాల కారాగార శిక్షను పూర్తి చేసుకున్నారు. వి మురుగన్ అలియాస్ శ్రీకరన్, జయకుమార్, బి రాబర్ట్ పయాస్ బుధవారం శ్రీలంక విమానంలో కొలంబోకు బయల్దేరి వెళ్లారని అధికారులు తెలిపారు. మురుగన్‌తోపాటు ఇతరులకు ఇక్కడి శ్రీలంక హైకమిషన్ ప్రయాణ పత్రాలను మంజూరు చేసిందని, ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేటసన్ ఆఫీసు(ఎఫ్‌ఆర్‌ఆర్‌ఓ తరలింపు ఉత్తర్వులు జారీచేస్తే వారు తమ స్వదేశానికి వెళ్లవచ్చని తమిళనాడు ప్రభుత్వం గత నెల మద్రాసు హైకోర్టుకు తెలియచేసింది.

తనకు ఫోటో గుర్తింపు కార్డును సమకూర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ మురుగన్ ఇదివరకు హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. 2022 నవంబర్‌లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ ముగ్గురితోసహా మొత్తం ఏడుగురు జైలు నుంచి విడుదలయ్యారు. విడుదల అనంతరం వారిని విరుచిరాపల్లిలోని ప్రత్యేక శిబిరంలో ఉంచారు. మంగళవారం రాత్రి ఈ ముగ్గురిని చెన్నైకు తీసుకువచ్చి బుధవారం ఉదయం కొలంబోకు పంపివేశారు.

# ఈ ఎన్నికలు.. ప్రజాస్వామ్యం కోసం జరుగుతున్న పోరటం: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు జరుగుతున్న యుద్ధం.. ఈ ఎన్నికలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కేరళలోని వయనాడు నుంచి రాహుల్ గాంధీ ఎంపీగా పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం వయనాడులో రోడ్ షో నిర్వహించిన రాహుల్ గాంధీ.. అనంతరం కలెక్టర్ ఆఫీస్ లో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఆ తర్వాత ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. "ఈ ఎన్నికలు.. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం జరుగుతున్న పోరటం.

# పరిస్థితి మాకు తెలుసు.. విచారణ జరుపతాం.. వీవీప్యాట్ కేసుపై 'సుప్రీం'..




న్యూఢిల్లీ: ఎన్నికల్లో వీవీప్యాట్ మిషన్లలోని మొత్తం స్లిప్స్‌ను కౌంటింగ్ జరిగేలా ఆదేశించాలని సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌ను వచ్చేవారం విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఏడీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను వచ్చే మంగళవారం లేదంటే బుధవారం రోజున లిస్ట్ చేస్తామని జస్టిస్ సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం వెల్లడించింది. పిటిషనర్ ఏడీఆర్ తరపున సుప్రీంకోర్టుకు హాజరైన న్యాయవాది ప్రశాంత్ భూషణ్ పిటిషన్‌ను త్వరగా విచారించాలని డిమాండ్ చేశారు. వీవీప్యాట్లపై దాఖలో మరో పిటిషన్‌పై స్పందన కోరుతూ ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ కోర్టుకు హాజరై, ఎన్నికలు దగ్గర పడుతున్నాయని, పిటిషన్‌పై విచారణ జరుగకపోతే పిటిషన్లు నిష్ఫలమవుతాయని తెలిపారు. బెంచ్‌లో జస్టిస్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేషన్, జస్టిస్ బేలా ఎం త్రివేది ఉన్నారు. బెంచ్ స్పందిస్తూ 'పరిస్థితి తమకు తెలుసు. వచ్చేవారం విచారణ చేపడుతాం' అని పేర్కొంది. ఏడీఆర్ పిటిషన్‌పై గత ఏడాది జులై 17న సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్ స్పందన కోరింది. ఓటర్లు వేసిన ఓటును వీవీప్యాట్ మిషన్ ద్వారా నిర్ధారించుకునేలా ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఏడీఆర్ పిటిషన్‌లో కోరింది. వీవీప్యాట్ స్లిప్స్‌ను ఈవీఎం మెషిన్‌తో సరిపోల్చాలని డిమాండ్ చేస్తూ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రస్తుతం ఎంపిక చేసిన ఐదు ఈవీఎంలకు సంబంధించిన వీవీప్యాట్ స్లిప్‌ల ధ్రువీకరించే విధానం కొనసాగుతున్నది.

# ఆ విషయంలో ఒకే ఒక్కడు... మన్మోహన్ సింగ్!



న్యూఢిల్లీ: ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక పరిస్థితిని కొత్త పుంతలు తొక్కించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దాదాపు 33 ఏళ్ల తర్వాత రాజ్యసభ సభ్యుడిగా పదవీవిరమణ చేస్తున్నారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన ప్రారంభించిన ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్ కొత్త మలుపు తిరిగింది. 2004 మే 22న ప్రధాని పదవి చేపట్టి పదేళ్లపాటు 21వ శతాబ్దిలో దేశాన్ని ముందుకు నడిపించిన విద్యావేత్త మన్మోహన్ సింగ్. బెస్ట్ పార్లమెంటేరియన్ గా ప్రశంసలు అందుకున్న మేధావి ఆయన. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 33 ఏళ్ల రాజ్యసభ పదవీ కాలం ముగిసింది. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై ప్రధాని పదవిని చేపట్టిన మన్మోహన్, ఆ పదవిలో పదేళ్లు కొనసాగారు. 1932 సెప్టెంబర్ 26న ప్రస్తుత పాకిస్తాన్ లోని పంజాబ్ చక్వాల్ లో జన్మించిన మన్మోహన్ సింగ్ 1958లో కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ఆర్థికశాస్త్రం చదివి 1962లో ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో డాక్టరేట్ పూర్తి చేశారు. చండీగఢ్ పంజాబ్ యూనివర్సిటీ, ఢిల్లీ యూనివర్సిటీ, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ లలో ప్రొఫెసర్ గా పనిచేశారు. 1976-80 మధ్య రిజర్వుబ్యాంక్ డైరెక్టర్ గా, 1982-1985 మధ్య ఆర్ బీఐ గవర్నర్ గా సేవలందించారు. ఆసియా అభివృద్ధి బ్యాంక్ లోనూ గవర్నర్ హోదాలో పనిచేశారు. ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ గా, యూజీసీ చైర్మన్ గా, ప్రధాని ఆర్థిక సలహాదారుగా ఎన్నో బాధ్యతలు వహించారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నసమయంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మన్మోహన్ సింగ్.. ఆర్థికరంగంలో తనకు గల అపార అనుభవాన్ని ఉపయోగించి, గొప్ప ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటికి దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒకదశలో దేశ అవసరాలకు బంగారు నిల్వలు కుదువపెట్టే పరిస్థితికి దిగజారింది. అలాంటి సమయంలో, దేశాన్ని గట్టెక్కించిన మేధావి మన్మోహన్ సింగ్. ఆయన ప్రారంభించిన ఆర్థిక సంస్కరణలవల్లే ప్రస్తుతం ఇండియా ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంది. డాక్టర్ మన్మోహన్ సింగ్ 2004 మే2న దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 2014వరకూ కొనసాగారు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ తర్వాత సుదీర్ఘ కాలంపాటు ప్రధానిగా ఉన్నది ఆయనే. మన్మోహన్ సింగ్ 1991 అక్టోబర్1 నుంచి 2024 ఏప్రిల్3 వరకూ 33 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఐదు పర్యాయాలు అసోం నుంచి, 15ఏళ్లపాటు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆయన ఎన్నడూ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం విశేషం. డాక్టర్ మన్మోహన్ సింగ్ ను ఎన్నో పురస్కారాలు వరించాయి. 1956లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ నుంచి ఆడమ్ స్మిత్ ప్రైజ్ అందుకున్నారు. 1987లో పద్మవిభూషణ్ పురస్కారం, 1993లో యూరో మనీ అవార్డు, ఉత్తమ ఆర్థిక మంత్రి అవార్డు, 1993,1994లో ఉత్తమ ఆర్థిక మంత్రిగా ఆసియా నుంచి ఏషియా మనీ అవార్డు పొందారు. 2017లో ఇందిరాగాంధీ అంతర్జాతీయ అవార్డు అందుకున్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డికి ఎంఎల్ఎ హరీశ్‌రావు లేఖ



హైదరాబాద్: రైతులకు తక్షణమే రూ.2లక్షల రణమాఫీ చేయాలని బిఆర్‌ఎస్ నేత, సిద్దిపేట ఎంఎల్‌ఎ టి.హరీశ్ రావు డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రైతు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారని, నాలుగు నెలలవుతున్నా ఒక్క రైతుకు కూడా మాఫీ కాలేదని విమర్శించారు. రైతులకు బ్యాంకులు నోటీసుల మీద నోటీలు ఇస్తూ కిస్తీ చెల్లించాలంటున్నాయని, తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించి తీరాల్సిందేనని ఒత్తిడి చేస్తున్నాయని చెప్పారు. ఆర్థిక భారంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుకున్నారని తెలిపారు. అందువల్ల రూ.2 లక్షల రుణమాఫీ ఎప్పటిలోగా చేస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 నాడే 2 లక్షల రూపాయల రుణమాఫీ ఒకేసారి చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీ పొందిన రైతులు కూడా మళ్లీ బ్యాంకులకు వెళ్లి రూ.2 లక్షలు రుణాలు తీసుకోవాలని మీరే స్వయంగా పిలుపునిచ్చారని సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి పేర్కొన్నారు. బ్యాంకులు మాత్రం రైతులకు నోటీసుల మీద నోటీసులు ఇస్తున్నాయని, ప్రభుత్వ హామీతో తమకు సంబంధం లేదని, తీసుకున్న అప్పుకు వడ్డీతో సహా కిస్తీలు చెల్లించి తీరాల్సిందేనని ఒత్తిడి తెస్తున్నాయని అన్నారు. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి మెదక్ జిల్లాలో వందలాది మంది రైతులకు బ్యాంకు నోటీసులు అందాయని, దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. తీసుకున్న అప్పుకు వడ్డీ మీద వడ్డీ పెరిగి రైతులపై పెను ఆర్థిక భారం పడుతున్నదని చెప్పారు. తెలంగాణ వ్యవసాయిక రాష్ట్రం అని, వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలు 70 శాతం వరకు ఉన్నాయని పేర్కొన్నారు. అత్యధిక సంఖ్యలో ఉన్న రైతులను గోస పెట్టడం ఏమాత్రం సమ్మతం కాదని.. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్న పెద్దల మాట మీకు తాను గుర్తు చేయాల్సిన అవసరంలేదని వ్యాఖ్యానించారు. రైతుల బాధలు, కష్టాలు, కన్నీళ్లు తొలగించే విధంగా.. ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు, పంట మద్దతు ధరపై 500 రూపాయల బోనస్, ఎకరానికి 15 వేల చొప్పున పెట్టుబడి సాయం, పంటపొలాలకు నీళ్లు, 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించాలని సిఎంకు రాసిన లేఖలో హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ప్రధాని మోదీ మాటలకు, చేతలకు పొంతన ఉండదు : తేజస్వి యాదవ్



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ మాటలకు, చేతలకు పొంతన ఉండదని బిహార్ మాజీ డిప్యూటీ సీఎం, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ దుయ్యబట్టారు. బిహార్‌లో ప్రధాని మోదీ తొలి ర్యాలీలో ఆయన వ్యాఖ్యలను ఉద్దేశించి తేజస్వి యాదవ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో ప్రధాని బంధుప్రీతికి వ్యతిరేకంగా మాట్లాడారా అని ప్రశ్నించారు. ప్రధాని తన కూటమికి చెందిన కుటుంబ వారసత్వ అభ్యర్థికి మద్దతగా ప్రచారం చేశారని, మోదీ మాటలకు, చేతలకు పొంతన ఉండదని తేజస్వి యాదవ్ ఎద్దేవా చేశారు. మోదీ తన ఎన్నికల ప్రచారంలో ఎప్పుడూ వారసత్వ రాజకీయాలపై మాట్లాడతారని, కానీ బిహార్‌లో తన తొలి ప్రచార సభలోనే వారసత్వ రాజకీయ నేత తరపున ప్రచారం చేశారని విమర్శించారు. ప్రధాని మాటలకు, చేతలకు తేడా ఉంటుందని ఇది తేటతెల్లం చేస్తుందని అన్నారు. ఇతర పార్టీల నేతలు బీజేపీలో చేరితే వారిపై సీబీఐ, ఈడీ కేసులు మూసివేస్తారని, వారిని మంత్రులుగా చేస్తారని అన్నారు. రూ. 70,000 కోట్ల స్కామ్‌లో ప్రమేయం ఉన్నవారైనా వారిని పార్టీలోకి చేరగానే మంత్రులుగా ప్రమోట్ చేస్తారని చెప్పారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com